తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
22 నవంబర్ 2026
పేజీలు : 8
Follow :

ఎట్టకేలకు ఆ సర్పంచ్ సాధించాడు

- ఆ సర్పంచే- ఒక సైన్యం
- నాలుగు ఎకరాలలో,నీరుకుల్ల గ్రామంలో శాశ్వత ఐకేపీ కేంద్రం ప్రారంభం

సుల్తానాబాద్,నవంబర్ 21(జనంసాక్షి) :
లమండలంలోని నీరుకుల్ల గ్రామ పంచాయతీ పరిధిలో,4 ఎకరాల ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ఎట్టకేలకు నీరుకుల్ల గ్రామ సర్పంచ్ యువ నేత కాంపల్లి సతీష్ కుమార్ ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో సాధించారు.శాశ్వత ఐకేపీ కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు.శనివారం జరిగిన కార్యక్రమంలో ఐకెపి కొనుగోలు కేంద్రం కార్యక్రమంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు,చేతుల మీదుగా అట్టహాసంగా ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,పాలకవర్గ సభ్యులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు.ఈ కేంద్రం ఏర్పాటు వల్ల రైతులకు,మహిళా సంఘాలకు ఎంతో ప్రయోజనం కలగనుందని సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు కు,మండల ప్రజాప్రతినిధులకు,అధికారులకు ప్రజలు,పాలకవర్గ సభ్యులు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఐటీఐ కళాశాలలో నూతన వాకింగ్ ట్రాక్

- పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద 150 అడుగుల జాతీయ జెండా
- జెండా నుండి మసీదు చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులు
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు



పెద్దపల్లి,నవంబర్ 21(జనంసాక్షి) :
పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ గ్రౌండ్ లో అభివృద్ధి పనులను పరిశీలించి, వాకింగ్ ట్రాక్, లైటింగ్ ఏర్పాటుపై అధికారులకు పలు సూచనలు చేసిన ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద జరుగుతున్న ప్రధాన రోడ్డు విస్తరణ పనులను పరిశీలించడంతో పాటు జెండా చౌరస్తాలో ఏర్పాటు చేసే భారీ జాతీయ జెండా స్థలాన్ని పరిశీలించి అభివృద్ధిలో భాగంగా తొలగించిన పాత కమాన్ ప్రాంతంలో త్వరలో నూతన హంగులతో కమాన్ నిర్మాణం చేస్తామని ప్రభుత్వ విప్ విజయరమణ రావు తెలిపారు.తదుపరి పెద్దపల్లి మండలం నిట్టూరు,నిమ్మనపల్లి గ్రామాల్లో సింగిల్ విండో అండ్ ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, పట్టణ కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

వృత్తి విద్యార్థులకు పారిశ్రామిక సందర్శన

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉపాధి అవకాశాలపై ప్రత్యక్ష అవగాహన

నిజాంసాగర్, నవంబర్ 21(జనంసాక్షి):
నిజాంసాగర్ మండలం అచ్చంపేటలోని పీఎం శ్రీ టీజీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వృత్తి విద్యా కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులకు పారిశ్రామిక సందర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐటీ?ఐటీఈఎస్ విభాగానికి చెందిన విద్యార్థులు బిచ్కుందలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను, బ్యూటీ అండ్ వెల్‌నెస్ విభాగం విద్యార్థులు ఏబీఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కంప్యూటర్ నైపుణ్యాలు, బ్యూటీ కేర్ పద్ధతులు, వెల్‌నెస్ సేవలు, ఆధునిక పరికరాల వినియోగంపై ప్రత్యక్ష అవగాహన పొందారు. ఆయా రంగాల్లో ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కార్తీక సంధ్య మాట్లాడుతూ, వృత్తి విద్య ద్వారా విద్యార్థులు పుస్తక పరిజ్ఞానంతో పాటు పరిశ్రమలకు అవసరమైన ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి పారిశ్రామిక సందర్శనలు విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, గిరిజ, కాశీనాథ్, మీనా పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.



చౌట్పల్లి పీ.హెచ్.సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

డిప్యూటేషన్లు రద్దు చేయాలని డీఎంహెచ్ఓకు ఆదేశం

కమ్మర్పల్లి నవంబర్ 21(జనంసాక్షి) :
కమ్మర్పల్లి మండలం చౌట్ పల్లి లోనీ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, పీ.హెచ్.సీ నిర్వహణ తీరును పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. స్టాఫ్ నర్సు, స్వీపర్ మినహా ఇతర వైద్యులు, సిబ్బంది ఎవరూ లేకపోవడంతో కలెక్టర్ వారి గురించి ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్, మరికొందరు సిబ్బంది డిప్యూటేషన్ పై ఇతర చోట్ల పని చేస్తున్నారని చెప్పడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అక్కడి నుంచే జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ కి ఫోన్ చేసి రౌండ్ ది క్లాక్ పీ.హెచ్.సీలో వైద్యులు, సిబ్బంది లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు.

వార్తా లోపలి పేజీలో



ముగిసిన రాష్ట్రస్థాయి మహిళా క్రికెట్ పోటీలు

బహుమతులు అందజేసిన " కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ", " ఎమ్మెల్యే కవ్వంపల్లి"

కరీంనగర్ బ్యూరో నవంబర్ 21 (జనంసాక్షి) :
కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని అలుగునూర్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా క్రికెట్ అభివృద్ధి టోర్నమెంట్ పేరిట నిర్వహించిన రాష్ట్రస్థాయి మహిళా క్రికెట్ పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన జట్లకు, క్రీడాకారిణులకు వారు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలు, ముఖ్యంగా ఆడపిల్లలు అన్ని రంగాల్లోనూ అద్భుత ప్రతిభ కనబరుస్తూ, దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారని కొనియాడారు. క్రీడల్లో మహిళలు మరింతగా రాణించేందుకు తగిన అవకాశాలు, ప్రోత్సాహం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారిణులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు హెచ్‌సీఏ ఇలాంటి రాష్ట్రస్థాయి టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ ద్వారా జిల్లాల స్థాయిలోని ప్రతిభావంతులైన మహిళా క్రికెటర్లను గుర్తించి, వారిని భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలన్నారు. అల్గునూరు లోని వెలిచాల జగపతి రావు మెమోరియల్ క్రికెట్ గ్రౌండ్ లో ఈనెల 11 నుంచి 21వ జరిగిన ఈ టోర్నమెంట్ లో 120 మంది ప్రతిభావంతులైన మహిళా క్రికెటర్ల తో కూడిన 8 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాభిమానులు, క్రీడాకారిణులు తదితరులు పాల్గొన్నారు.



బీజేవైఎం నిజామాబాద్ జిల్లా కార్యదర్శిగా తుంపల్లి రాజు నియామకం



సిరికొండ నవంబర్ 21 (జనం సాక్షి) : భారతీయ జనతా పార్టీ యువజన విభాగం బీజేవైఎం ఇందూరు జిల్లా కార్యవర్గంలో తూంపల్లి రాజు జిల్లా కార్యదర్శిగా నియామక పత్రాన్ని ఎంపీ ధర్మపురి అరవింద్ అందజేశారు. నాపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి పార్టీ సిద్ధాంతాలకు ఆశయాలకు అనుగుణంగా యువతను సంఘటితం చేస్తూ యువమోర్చా బలోపేతానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్త. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి పటేల్. జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్. పోతుగట్టి మధు. రామస్వామి. చౌటుపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గాలిపల్లి విద్యార్థిని ఎంపిక



ఇల్లంతకుంట, నవంబర్ 21 (జనంసాక్షి): ఇల్లంతకుంట మండలం లోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువు తున్న పల్లె రిషిత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. అండర్-14 విభాగంలో ఆమె ఈ ఘనత సాధించినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మేకల పావని శనివారం ఒక ప్రకటనలో తెలిపా రు.ఈ నెల 20న పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో రిషిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సాన బాబు వెల్లడించారు.ఈ నెల 22 నుంచి 24 వరకు మహబూబా బాద్ జిల్లా తొర్రూరులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో రిషిత పాల్గొ ననుంది.రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిని ప్రధానోపాధ్యా యురాలు మేకల పావని, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, సీనియర్ క్రీడాకారులు అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

గాంధీ భవన్‌లో రక్తదానం చేసిన ఫిషరీస్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్



తంగళ్ళపల్లి, నవంబర్ 21, జనం సాక్షి.వరల్డ్ ఫిషరీస్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబి రంలో తంగళ్ళపల్లి మండల ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ ఫిషరీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని,ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు .నిర్వా హకులు ప్రశాంత్ కు ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొ ని రక్తదానం చేశారు.

పుస్తె మట్టెలు అందించిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు



ముస్తాబాద్ నవంబర్ 21 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు . సుద్దాల జ్యోతి హనుమయ్య రెండవ కూతురు వివాహం రేపు ఉన్నందున కోమ్మటి రాజమల్లు తెలపడంతోనే వెంటనే మంచి మనసుతో స్పందించి పుస్తె మట్టెలుఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాడి చర్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ రామచంద్రము, సుద్దాల రాజయ్య ,కొమ్మ టి శ్రీనివాస్, పారిపెల్లి కాశయ్య తదితరులు పాల్గొన్నారు సుద్దాల జ్యోతి హనుమయ్య చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలును నిశితంగా పరిశీలించాలి

ఆలిండియా సర్వీసెస్ అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్గనిర్దేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 జనం సాక్షి: ఆలిండియా సర్వీసెస్ అధికారులు తమ శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నిశితంగా పరిశీలన జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. 14 మందితో కూడిన ఆలిండియా సర్వీసెస్ అధికారులు శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం శనివారం నిజామాబాద్ జిల్లాకు చేరుకున్నారు. ఈ నెల 21 నుండి 28 వరకు క్షేత్రస్థాయి పరిశీలన జరుపనున్నారు. సమీకృత జిల్లా కార్యాలయంలో వారు కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అలోక్ సింగ్, లోకేష్ మనోహర్ పాటిల్, మనిష్ పరిహోర్, ప్రవీణ్ కుమార్, సచిన్ గోయెల్, శివం, రోమేల్ బిజల్వాన్, అభిషేక్ పరిహోర్, దీపక్ శర్మ, నిహాల్ చంద్, పూజా మీనా, శుభం శుభ్, వికాస్ యాదవ్, నిధి కరన్వాల్ లను జిల్లా పాలనాధికారి స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. వీరిని రెండు బృందాలుగా విభజిస్తూ, ఒక్కో బృందానికి ఒక్కో గ్రామాన్ని క్షేత్రస్థాయి పరిశీలన కోసం కేటాయించారు. ఆర్మూర్ డివిజన్ లోని అంకాపూర్ కు ఒక బృందాన్ని, బోధన్ డివిజన్ లోని భూలక్ష్మిక్యాంపు నకు మరో బృందాన్ని కేటాయించారు. క్షేత్రస్థాయి సందర్శనకు బయలుదేరి వెళ్ళడానికి ముందు కలెక్టర్ ఇలా త్రిపాఠితో భేటీ అయ్యారు. వారికి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. నిజామాబాద్ ప్రధానంగా వ్యవసాయాధారిత జిల్లా అయినందున సాగు రంగంపై ఆధారపడి 70 శాతం మంది జీవనాలు వెళ్లదీస్తున్నారని వివరించారు. జిల్లాలో భారీ నీటి పారుదల ప్రాజెక్టు అయిన శ్రీరాంసాగర్ రిజర్వాయర్ సాగు, తాగునీటి అవసరాలను తీర్చడంలో ఎంతో కీలకంగా నిలుస్తోందని, అవకాశం మేరకు ఈ ప్రాజెక్టును సందర్శించాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించాలని, భూ వివాదాల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమాన్ని, ప్రజల జీవన స్థితిగతులను గమనించాలని అన్నారు. అన్ని అంశాలను నిశితంగా పరిశీలన జరిపి ఆకళింపు చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, ఇంచార్జి డీపీఓ నాగరాజు, సీ.పీ.ఓ రతన్, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, ఆర్మూర్, బోధన్ తహసిల్దార్లు సత్యనారాయణ, విట్టల్ తదితరులు ఉన్నారు.

చలో కరీంనగర్ దీక్షా దివస్ సభను విజయవంతం చేద్దాం



ముస్తాబాద్ నవంబర్ 21(జనం సాక్షి)ముస్తాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గ చేపట్టిన అమర నిరాహార దీక్షకు గుర్తుగా నిర్వహిస్తున్న దీక్షా దివస్ సందర్భంగా నవంబర్ 29న కరీంనగర్ జిల్లా అలుగునూరులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండీ నర్సింహా రెడ్డి, ముస్తాబాద్ :మాట్లాడుతూ నవంబర్ 29న కరీంనగర్‌లో నిర్వహించనున్న దీక్షా దివస్ భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ముస్తాబాద్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.కేసీఆర్ గారి అమర నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చారిత్రాత్మక ఘట్టమని, ఆ త్యాగాన్ని స్మరించుకుంటూ దీక్షా దివస్ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ బిడ్డపై ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ ప్రెస్ మీట్‌లో పాల్గొన్నవారుబీఆర్ఎస్ నాయకులు చెవుల మల్లేశం యాదవ్, మాజీ ఉప సర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు అన్వర్, బీఆర్ఎస్ నాయకులు కోడె శ్రీనివాస్, కంచం నర్సింలు, వెంకటేష్, వార్డు మెంబర్ రవి తదితరులు పాల్గొన్నారు.

రేకుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గుండ్ల వెంకటి రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక



నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక.. సంఘ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేస్తాం: గుండ్ల వెంకటి

కరీంనగర్ కల్చరల్, నవంబర్ 21,(జనం సాక్షి): రేకుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.సంఘం అధ్యక్షుడిగా గుండ్ల వెంకటి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికై మరోసారి తన నాయకత్వాన్ని నిరూపించుకున్నారు.గతంలో అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన ఆయనపై సంఘ సభ్యులు మరోసారి విశ్వాసం వ్యక్తం చేస్తూ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు.సభ్యులందరి పరస్పర సహకారం,ఐక్యతతో ఎన్నికల ప్రక్రియ సజావుగా ముగిసి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా పిల్లికొండగట్టు,కార్యదర్శిగా రేగుల ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదేవిధంగా డైరెక్టర్లుగా గరిగంటి మహేష్ (క్యాషియర్),పిల్లి వెంకటి, జెట్టి ప్రభాకర్,బోయిని రాజు,నెల్లి మధు,దూస కనకయ్య ఎన్నికయ్యారు. సంఘం లోని సభ్యులందరూ ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవ డం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ మాధవి కృష్ణ గౌడ్ పాల్గొని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గుండ్ల వెంకటితో పాటు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు. రెండోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గుండ్ల వెంకటిని అభినందించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుండ్ల వెంకటి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రెండోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుల బంధువులకు,సంఘ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.సభ్యులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.మత్స్యకారుల సంక్షేమం,వారి హక్కుల పరిరక్షణ,ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ నూతన కార్యవర్గ సభ్యులందరితో కలిసి ఐక్యంగా ముందుకు సాగుతానని తెలిపారు.సంఘ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని,అర్హులైన మత్స్యకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు.రెండోసారి గుండ్ల వెంకటి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయనపై సంఘ సభ్యులకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికకు సహకరించిన కుల బంధువులు,సంఘ సభ్యులు, శ్రేయోభిలాషులకు నూతన కార్యవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న సింగల్ విండో చైర్మన్లు

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



చొప్పదండి ,నవంబర్ 21 (జనం సాక్షి): మండలంలోని అర్నకొండ లో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల లను సింగిల్విండో చైర్మన్లు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు . ఇట్టి కార్యక్రమానికి హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు,చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల భారాస ప్రభుత్వంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డు అందించడంతో పాటు సన్న బియ్యంతో వారి కడుపు నింపుతున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారి కృషి, పట్టుదలతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళ్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అందించడం లో కూడా ముందు ఉంటుందని నిరూపిస్తూ చేయుత పెన్షన్ల తో పాటు భూమి నిరుపేద కుటుంబాలకు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు గల వ్యక్తులకు నూతనంగా ఇందిరమ్మ భీమా పథకం ద్వారా 5లక్షల రూపాయిల ఆర్థిక సహాయం అందించే పథకానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నాం అని తెలియజేశారు అనంతరం అధికారులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్లూరి లక్ష్మీ- భూమయ్య, చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజనపురం చందు,ఉప సర్పంచ్ జక్కుల అనిల్ కుమార్ నెరుమట్ల మల్లేశం,మహేశుని మల్లేశం గ్రామ శాఖ అధ్యక్షులు గడమళ్ళ గంగారాం ,సింగిల్ విండో డైరెక్టర్స్ ఎల్లాల సంతోష్ రెడ్డి,బుస భీమయ్య ,రాపెల్లి ఐలయ్య,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుముల స్వప్న, గర్నకుర్తి సునీత జక్కుల జనార్ధన్, మచ్చ రమేష్,సోమిడి శ్రీనివాస్,పిట్ట మనోహర్ ,ఇరుకుళ్ళ సంతోష్, బుస అజయ్,బడుగు నరేష్,ప్రజలు,నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ శౌచాలయం గౌరవప్రదమైన భవిష్యత్

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పోస్టర్లు, బ్యానర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 21(జనంసాక్షి);స్వచ్ఛ శౌచాలయం గౌరవప్రదమైన భవిష్యత్ అనే నినాదంతో జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం, స్వచ్ఛ శౌచాలయం గౌరవప్రదమైన భవిష్యత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పోస్టర్లు,బ్యానర్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఆవిష్కరించారు .జిల్లాలోని అన్ని గ్రామాల్లో (స్వచ్ఛ శౌచాలయం గౌరవప్రదమైన భవిష్యత్) అనే నినాదంతో అక్టోబర్ 19 నుంచి మొదలై డిసెంబర్ 10వ తేదీ మనవ హక్కుల దినోత్సవం వరకు కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు .మరుగుదొడ్డి లేనివారు నిర్మించుకోవాలని, నిర్మించుకున్న మరుగుదొడ్లను ఉపయోగంలో ఉండేలా చూడాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలు, వీవో భవనాలు, పాఠశాలలు,పబ్లిక్ ప్రదేశాల్లో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలు చేయాలని,వాటికి తప్పనిసరిగా నీటి సదుపాయం ఉండేలా వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు.ఈ మేరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గ్రామంలో ఇప్పటికే నిర్మించిన ఇందిరమ్మ గృహాల మరుగుదొడ్లు,కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్,వీవో బిల్డింగ్ వద్ద నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, అంగన్వాడీ భవనాల వద్ద నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లె క్స్,ఇండ్లలో నిర్మించిన నూతన మరుగుదొడ్లను అలంకరించి ప్రారంభిం చేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామాలలో ఇంకా మరుగుదొడ్లు నిర్మించుకొని వారిని గుర్తించాలని సూచించారు.పాఠశాలల విద్యార్థులు ,మహిళలకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసేలా అవగాహన కల్పించాలని, చెత్త బండికి ఇచ్చేలా తెలియజేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ఎస్ బీఎం బాధ్యులు సురేష్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు అండగా నిలుస్తున్న 'గుడిపాటి సరిత--జయపాల్‌రెడ్డి' దంపతులు

చెల్పూర్ గ్రామపంచాయతీకి వైకుంఠ రథం బహూకరణ



హుజూరాబాద్, నవంబర్ 21 (జనంసాక్షి) : సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జయన్న ఫౌండేషన్ నిర్వాహకులు మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న జయన్న ఫౌండేషన్ నిర్వాహకులు, సింగాపూర్ మాజీ ఎంపీటీసీ గుడిపాటి సరిత--జయపాల్‌రెడ్డి దంపతులు మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీకి వైకుంఠ రథాన్ని బహూకరించి తమ సేవా నిరతిని చాటుకున్నారు. గ్రామ ప్రజలకు అంత్యక్రియల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి సౌకర్యార్థం ఈ వైకుంఠ రథాన్ని శనివారం గ్రామపంచాయతీకి అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసరమైన సేవలను అందించాలనే సంకల్పంతో ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ వాహనాన్ని అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి మాట్లాడుతూ... గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వైకుంఠ రథాన్ని బహూకరించిన గుడిపాటి సరిత--జయపాల్‌రెడ్డి దంపతుల సేవాభావం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమన్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల ద్వారా సమాజానికి సేవలందిస్తున్న జయన్న ఫౌండేషన్ నిర్వాహకుల గొప్పతనం అందరికీ ఆదర్శమన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, పేద కుటుంబాలకు సహాయం చేయడం, విద్యార్థులను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలతో గుడిపాటి సరిత--జయపాల్‌రెడ్డి దంపతులు సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని కొనియాడారు. సేవా భావం కలిగిన ఇలాంటి వ్యక్తులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం జయన్న ఫౌండేషన్ నిర్వాహకురాలు గుడిపాటి సరిత--జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ ...సమాజానికి తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతోనే ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు విద్యాపరంగా అండగా నిలవడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు సహకరించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు .చదువుకోవాలనే ఆసక్తి ఉన్న పేద విద్యార్థిని, విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం, సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని సరిత-జయపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేరకు ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచనతో ముందుకు వస్తే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. కాగా గ్రామపంచాయతీకి వైకుంఠ రథాన్ని అందజేసిన జయన్న ఫౌండేషన్ నిర్వాహకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నేరేళ్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు వేల్పుల సునీల్, పుల్ల రాధా, అకిన పల్లి శిరీష తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి పరామర్శ



కథలాపూర్ నంబర్ 21 (జనం సాక్షి) కోరుట్లలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లి గ్రామానికి చెందిన గుగ్గిల లక్ష్య కుటుంబ సభ్యులను బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాల్యాల మారుతి తో పాటు బీజేపీ నాయకులు గంగారెడ్డి, జిల్లా సత్యం, మిట్టపెల్లి లింగారెడ్డి, నవీన్,పెంట భూమేష్, సునీల్, పాల్గొని బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధై ర్యం కలగాలని భగవంతుడిని మనసారా ప్రార్థిస్తున్నాము.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నాగంపేట విద్యార్థిని ఎంపిక



గంభీరావుపేట నవంబర్ 21 జనం సాక్షి: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మాలోత్ పవిత్ర 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్-14 బాలికల కబడ్డీ పోటీలకు ఎంపికైంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీల్లో రాజన్న సిరిసిల్ల జట్టు ప్రథమ స్థానం సాధించింది.ఈ పోటీల్లో నాగంపేట పాఠశాల నుంచి మాలోత్ పవిత్ర, తేజావత్ అక్షిత పాల్గొన్నారు.వారిలో పవిత్ర రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున ఎంపికై రేపు తొర్రూరులో జరిగే పోటీల్లో పాల్గొననుంది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మారుపాక బాలఎల్లయ్యతో పాటు ఉపాధ్యాయులు పవిత్రను అభినందించారు.విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దుతున్న పీఈటీ శాంత మేడంను ప్రత్యేకంగా అభినందించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన అగ్రికల్చర్ ట్రేడ్ విద్యార్థులు



గంభీరావుపేట నవంబర్ 21 (జనం సాక్షి); కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం గంభీరావుపేటకు చెందిన అగ్రికల్చర్ ట్రేడ్ విద్యార్థులు శనివారం జగిత్యాలలోని పొలాస వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ పంటల సాగు విధానాలు, చీడపీడల నివారణ, జన్యుశాస్త్రం, మొక్కల వ్యాధులు, ఉద్యానవన సాగుపై నిపుణులు అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన వంగడాల అభివృద్ధి, పంటల సంరక్షణపై వివరించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటన విద్యార్థులకు ఆచరణాత్మక పరిజ్ఞానం, వ్యవసాయ రంగంలో నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ వసంత తెలిపారు.

చెకుముకి సైన్స్ పోటీల్లో రుద్రంగి కేరళ విద్యార్థుల ప్రతిభ



రుద్రంగి నవంబర్ 21(జనం సాక్షి) రుద్రంగి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాల్లో ప్రైవేట్ పాఠశాలల విభాగంలో కేరళ గ్లోబల్ హైస్కూల్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాబు నంబియార్ మాట్లాడుతూ... మా పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయం ఎంతో గర్వకారణమని విద్యార్థుల ప్రతిభకు, ఉపాధ్యాయుల కృషికి ఇది నిదర్శనమని తెలిపారు.ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

పాలంలో పడి వ్యక్తి మృతి



గంభీరావుపేట నవంబర్ 21 జనం సాక్షి: రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీ. రావుపేట మండలం దోసెలగూడెం గ్రామంలో కడారి సురేష్ (30) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. శనివారం ఉదయం గ్రామానికి చెందిన దండు చంద్రం వ్యవసాయ పొలంలో బురద నీటి లో బోర్లా పడి మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న మృతు డి తల్లి కడారి లక్ష్మి అక్కడికి చేరుకుని పరిశీలించింది. మద్యం మత్తు లో నడుస్తూ ఫిట్స్ రావడంతో ప్రమాద వశాత్తు పొలంలో పడి ఊపిరా డక మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొంది. తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని తెలిపింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు వెల్లడించారు.

శ్రీ సిద్ధార్థ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



తంగళ్ళపల్లి, నవంబర్ 21, జనం సాక్షి. తంగళ్ళపల్లి మండలం, సారంపల్లి గ్రామంలోని శ్రీ సిద్ధార్థ విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని స్వయం పరిపాలన కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలు బోధించారు. డీఈవోగా ప్రుత్విక, ప్రధానోపాధ్యాయులుగా తేజశ్రీ,,ప్రిన్సిపాల్ గా ఆయాన్ విశ్వాస్ బాధ్యతలు నిర్వహించారు. స్వయం పరిపాలన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తాము చదువుకున్న తరగతి గదులలో పాఠ్యాంశాలు బోధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ ఎర్రవెల్లి రాజనర్సు అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమా నమోదులో రుద్రంగి జోరు

రెండో రోజు 1700 కుటుంబాల నమోదు..
మండలంలో మొత్తం 5097 కుటుంబాలు



రుద్రంగి, నవంబర్ 21 (జనం సాక్షి) :రుద్రంగి మండల కేంద్రంలో ఇందిరమ్మ బీమా నమోదు ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది.మండల పరిషత్ అభివృద్ధి అధికారి నటరాజ్, మండల పంచాయతీ అధికారి రాజేశ్వర్ నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు.రెండో రోజైన శనివారం మండలంలో సుమారు 1700 బీమా నమోదు అయినట్లు వారు తెలిపారు. మండలంలో మొత్తం 5097 కుటుంబాలు ఉన్నట్లు తెలిపారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఇట్టి బీమాను వినియోగించుకోవాలని,తమ పేర్లను తొందరగా నమోదు చేసుకొని ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కుటుంబాలు పొందాలని వారు కోరారు. బీమా నమోదు కోసం ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్ణీత గడువులోగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థిని



మల్యాల నవంబర్ 21 (జనం సాక్షి) నవంబర్ 20 వ తేదీన పెద్దప ల్లి జిల్లాలోని సుల్తానాబాద్ లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలలో మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశాల విద్యార్థిని జి.హారిక(9వ తరగతి) మహబూబాబాద్ జిల్లాలో ని తొర్రూరులో నవంబర్ 22 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి పాఠశాలల అండర్ 14 కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మానస, పి.ఇ.టి. మధులిక తెలిపారు.

పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండ

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (జనంసాక్షి)ఆపద సమయంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ అర్బన్ మండల పరిధిలో 31మంది లబ్ధిదారులకు రూ 9 లక్షల 47 వేలు రూరల్ పరిధిలోని అర్హులైన 38 మంది లబ్ధిదారులకు రూ 13 లక్షల 92 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్య చికిత్సలు చేయించుకుంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా నిస్తోందన్నారు. ఆర్థిక స్థోమత లేక వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న నిరుపే దలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ, వారి కష్టాల్లో భాగస్వామి అవుతోంద న్నారు.ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని, ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్, రూరల్ మండలంలోని కాంగ్రెస్ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్స్‌లో ఆనందికి గోల్డ్ మెడల్

400 మీటర్ల పరుగులో 55.89 సెకన్లతో సత్తా చాటిన కమాన్‌పూర్ క్రీడాకారిణి

70వ జాతీయ ఎస్‌జీఎఫ్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభ



కమాన్‌పూర్, నవంబర్ 21,(జనంసాక్షి): జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కమాన్‌పూర్ మండలానికి చెందిన నల్లవెల్లి ఆనంది మరోసారి తన సత్తా చాటింది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని శివపురిలో శుక్రవారం నిర్వహించిన 70వ ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్ అండర్-17 విభాగంలో 400 మీటర్ల పరుగుపందెంలో 55.89 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. జాతీయ స్థాయిలో మరోసారి స్వర్ణ పతకం సాధించి కమాన్‌పూర్ మండలానికి గర్వకారణంగా నిలిచింది. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి, శంకర్ దంపతుల రెండో కుమార్తె ఆనంది. ప్రస్తుతం గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. గతంలోనూ జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన ఆనంది, తన పట్టుదల, కఠోర సాధనతో మరోసారి జాతీయ వేదికపై ప్రతిభను చాటింది. ఆనంది సాధించిన ఈ విజయంపై కోచ్ సుబ్బారావు, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్, డీఎస్‌వైఓ సురేష్, పెద్దపల్లి కలెక్టరేట్ ఏవో ప్రకాష్, రిటైర్డ్ డీఎస్పీ బెల్లంకొండ నర్సింగరావు, అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కొమ్ము గట్టయ్య, జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమేష్ అభినందనలు తెలిపారు. అలాగే సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ--పీవీరావు, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, లయన్స్ క్లబ్ కమాన్‌పూర్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు గడప కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీలు పిల్లి చంద్రశేఖర్, కోలేటి చంద్రశేఖర్, డాక్టర్ విజయకుమార్ తదితరులు ఆనందిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు.

కార్తీక మాసం సందర్భంగా మోహినికుంట పాఠశాలలో వనభోజన కార్యక్రమం



ముస్తాబాద్ నవంబర్ 21(జనం సాక్షి) ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కార్తీక మాసం సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మోహినికుంట మాజీ సర్పంచ్, మాజీ రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల వనజ గోపాల్ రావు ఆధ్వర్యంలోలి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యారులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆనందోత్సాహాల మధ్య వనభోజన కార్యక్రమాన్ని జరుపుకున్నారు.వనభోజన కార్యక్రమానికి సహకరించిన దాతలుమోతే నర్సింలు గౌడ్, పరశురాములు గౌడ్.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుగ్రామ సర్పంచ్ బిల్లం మురళీ, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కల్వకుంట్ల శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ నారాయణోజు సంధ్య, వార్డు సభ్యులు సుమన్, సకేత్, సోనీ, మోహినికుంట బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నారాయణోజు సతీష్.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా మేడం, శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు కరుణశ్రీ మేడం, స్రవంతి మేడం, కదిరే పరశురాములు గౌడ్, అంగన్‌వాడీ టీచర్ పల్లాటి భాగ్య మేడం, పాఠశాల చైర్మన్ మెరుగు స్రవంతి.అలాగే జంపెల్లి అంజయ్య, జంపెల్లి దేవయ్య, మెరుగు నాంపల్లి గౌడ్, రాజాం బాబు, సోమర్‌పేట రాకేష్, బిల్లం సురేష్, యాసీం, పల్లాటి వెంకటి, యాదగిరి, బొల్లవేణి వెంకటమ్మ, ఎడ్ల లక్ష్మీ నరసవ్వ, రాధమ్మ, ఎడ్ల రాజ నరసవ్వ, రజిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మోతె నర్సింలు గౌడ్, గారిని సన్మానించిన, కల్వకుంట్ల గోపాల్ రావు, సర్పంచ్ బిల్లం మురళి, కల్వకుంట్ల శ్రీనివాస్ రావు అంజయ్య నాంపెల్లి గౌడ్, పల్లటి వెంకటి.విద్యార్థుల్లో ఆనందాన్ని నింపుతూ, ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగిన ఈ వనభోజన కార్యక్రమం

ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

మత్స్య శాఖ సహకార సంఘ గ్రామ చైర్మన్ బోళ్ల శంకర్



తిమ్మాపూర్, నవంబర్ 20 (జనంసాక్షి) :మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా శనివారం రోజు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల పరిధిలోని రామక్రిష్ణకాలనీ గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మత్స్యశాఖ సహకార సంఘ గ్రామ చైర్మన్ బోళ్ల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెండాను ఎగురవేసి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. చేపల వేట వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఐకమత్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని పేర్కొన్నారు. వృత్తిపై ఆదారపడి జీవించే కుటుంబాలకు ప్రభుత్వాలు ఆర్థిక చేయాతనందించే విదంగా సహకరించాలని కోరారు. వైస్ చైర్మన్ రేగుల శ్రీనివాస్, సెక్రెటరీ దాసరి తిరుపతి, డైరెక్టర్ లు, ముదిరాజ్ సంఘాల నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో అధికారుల తనిఖీలు

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు: ఏవో సల్లావుద్దీన్



గంభీరావుపేట నవంబర్ 21 జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంతో పాటు, విత్తన విక్రయాల్లో అక్రమాలను అరికట్టేందుకు శనివారం అధికారులు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు.ఎస్సై ఆర్. బాలరాజు, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో విత్తన నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులు, లైసెన్సులు, విత్తనాల నాణ్యత, ధరల వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా దుకాణదారులు విత్తన నిల్వలు, విక్రయాల వివరాలను రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని సూచించారు. ప్యాకెట్లపై ముద్రించిన ధర కంటే అధికంగా వసూలు చేయరాదని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపట్టవద్దని హెచ్చరించారు.నకిలీ, నాణ్యతలేని విత్తనాలను విక్రయిస్తే సంబంధిత దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు మండలంలోని విత్తన దుకాణాలపై తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ పోటీలలో

మాస్టో పాఠశాల ప్రయోగం 2026 రాష్ట్ర స్థాయికి ఎంపిక



కథలాపూర్ నవంబర్ 21 (జనం సాక్షి)జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన 'ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్' ప్రయోగాల ప్రదర్శనలో కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన 'మాస్టో హైస్కూల్' కు చెందిన 'కనగందుల వివన్' అను 8 వ తరగతి విద్యార్థి ప్రదర్శించిన ' ఫెర్టిలైజర్ డిస్పెన్సింగ్ మెషిన్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం జరిగింది. జిల్లాస్థాయికి ఎంపికైన 136 ప్రయోగాలలో 10 ప్రయోగాలు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం జరిగింది. ఈ విద్యార్థికి నల్ల హరీష్ అను జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు గైడ్‌గా వ్యవహరించాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రయోగాన్ని ప్రదర్శించిన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఆకుల రాజేష్, ప్రిన్సిపల్ శ్రీ ఆకుల రంజిత్, డైరెక్టర్ శ్రీ ఆకుల రాజేందర్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

నేషనల్ ఉమెన్ రైట్స్ ఆధ్వర్యంలో..నేషనల్ అండ్ స్టేట్ సమావేశం



ఎడపల్లి, నవంబర్ 21 (జనంసాక్షి) : నేషనల్ ఉమెన్ రైట్స్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులో నేషనల్ అండ్ స్టేట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించడం జరిగింది. ఈ మేరకు స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఆర్ భాస్కర్ రాజు ను నేషనల్ కమిటీ సభ్యులు స్టేట్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమానికి నేషనల్ కమిటీ డైరెక్టర్ స్వప్న స్టేట్ కమిటీ సభ్యులు కోకన్వీనర్ నవీన్ బొమ్మకంటి, స్టేట్ అడిషనల్ సెక్రెటరీ సాయిబాబా, సతీష్, సదానంద మరియు హైదరాబాద్ అడ్వకేట్స్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

బోధన్ నియోజకవర్గ ఉపసర్పంచ్‌ల ఫోరం ఇన్చార్జిగా నరేందర్ గౌడ్



బోధన్, నవంబర్ 21 (జనంసాక్షి) : బోధ నియోజకవర్గ ఉపసర్పంచ్ ల ఫోరం ఇన్చార్జిగా ఊట్పల్లి గ్రామ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్ ను శనివారం నియమించారు. ఈ మేరకు నేడు జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్లు కార్తీక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వికర్ పాషా, జిల్లా అధ్యక్షులు మహేష్ లు ఈ మేరకు బోధన్ నియోజకవర్గ ఉప సర్పంచ్ ల ఫోరం ఇన్చార్జిగా నరేందర్ గౌడ్ ను నియమించారు. నాపై నమ్మకంతో బోధన్ నియోజకవర్గం ఉప సర్పంచ్ ఫోరమ్ ఇంచార్జిగా నియమించడం జరిగిందని ఈ నియామకానికి సహకరించిన ప్రతీఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.

భూలక్ష్మి క్యాంపు గ్రామంలో భారత్ దర్శన్‌లో భాగంగా ట్రైనీ ఐపిఎస్ ఆధికారులు



బోధన్, నవంబర్ 21 (జనంసాక్షి) : బోధన్ మండలం భూలక్ష్మి క్యాంపు గ్రామంలో శనివారం భారత్ దర్శన్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా ట్రైనీ ఐపిఎస్ అధికారులు రావడం జరిగింది. ఈ మేరకు వారికి బోధన్ ఆర్డీవో విజయ కుమారి, తాసిల్దార్ విఠల్ స్వాగతం పలికి ఏడు రోజుల కార్యచరణను వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న ఐపిఎస్ అధికారులు గ్రామంలో పర్యటించి గ్రామ పరిపాలన, పంచాయతీరాజ్ చట్టం, గ్రామ అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలు వంటి వాటిపై ఏడు రోజులపాటు గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి అవగతం చేసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూలక్ష్మి క్యాంప్ సర్పంచ్ బాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు ఏడు రోజుల పాటు వారు నివసించేందుకు వసతి సౌకర్యాన్ని అధికారులు కల్పించారు.

ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించిన సిద్దిపల్లె సర్పంచ్



కమాన్ పూర్, నవంబర్ 21, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మం డలం సిద్దిపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శనివారం గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ లాంఛ నంగా ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుటుంబంలో బీమా చేయించుకున్న వ్యక్తి సహజంగా లేదా ప్రమాదవశాత్తు చనిపోతే కుటుంబానికి రూ. 5 లక్షలు వస్తాయని, ప్రీమియం పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది. లబ్ధిదారులు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకానికి దరఖాస్తులను సమర్పించి, సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జంజర్ల అమల, తదితరులు పాల్గొన్నారు.

ఆవాస విద్యాలయంలో పిల్లల హక్కులు

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



జమ్మికుంట, నవంబర్ 21 (జనం సాక్షి):జమ్మికుంట పట్టణంలోని ఆవాస విద్యాలయం లో శనివారం లీగల్ మేజిస్ట్రేట్ సర్వీసెస్,సొసైటీ ఫర్ రూరల్ డెవలప్ మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులొ సీనియర్ సివిల్ జడ్జ్ హుజూరాబాద్ డివిజన్ కోర్టు జడ్జ్ పి.బి. కిరణ్ కుమార్ పాల్గొని పిల్లల హక్కులు,బాల్య వివాహాలు, చట్టాలు గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ రూరల్ డెవలప్ మెంట్ కమ్యూనిటీ సోషల్ ఆర్గనైజర్ గాజంగి వీరన్న, కానిస్టేబుల్ రవి,ఆవాస స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, 450 మంది స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

మండల ప్రత్యేక అధికారి సాయన్న



ఎడపల్లి, నవంబర్ 21 (జనంసాక్షి) : ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రక్రియను డిఆర్డిఏ పీడీ, ఎడపల్లి మండల ప్రత్యేక అధికారి సాయన్న పరిశీలించారు. ఈ మేరకు మేడిపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రక్రియను నిర్వహించే తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం ఇందిరమ్మ కుటు ంబ జీవిత బీమాలో భాగస్వాములు అవుతారని ప్రభుత్వం పేద కుటుంబాలను ఆదుకునేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని కుటుంబ జీవిత బీమా పథకంలో భాగస్వాములు చేయాలనిపిడి సాయన్న కోరారు. ఈ మేరకు ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ పిడి సాయన్నను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీవో మన్మోహన్, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం



ఎడపల్లి, నవంబర్ 21 (జనంసాక్షి) : ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవంను ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సున్నపు ఒడ్డెన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు తాడెం కృష్ణ ముదిరాజ్, ప్రచార కమిటీ సభ్యుడు నెల్లి రాజు, ఎడపల్లి మండల అధ్యక్షుడు సున్నపు ఒడ్డన్న, ప్రధాన కార్యదర్శి యాదవ్ వెల్లి జనార్ధన్, ఉపాధ్యక్షులు యాసాడ రాజకుమార్, కార్య నిర్వహణ కార్యదర్శి గండి మనోజ్ కుమార్, సలహాదారులు సున్నపు గంగాధర్, గుండారం సాయిలు, కార్యవర్గ సభ్యులు బండారి నరసింహులు వార్డ్ నెంబరు పురం శేఖర్, కంచర్ల శ్రీనివాస్, నిరంజన్, బాబులు, శీను తదితరులు పాల్గొన్నారు.

చొప్పల్లి పీ.హెచ్.సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

డిప్యూటేషన్లు రద్దు చేయాలని డీఎంహెచ్ఓకు ఆదేశం

వెంటనే డిప్యూటేషన్ లను రద్దు చేయాలని ఆదేశించారు. పీ.హెచ్.సీ లోని రిసెప్షన్ సెంటర్, ఇన్ పేషంట్.జనరల్ వార్డులు, ఫార్మసీ, ల్యాబ్, వ్యాక్సినేషన్ గది తదితర విభాగాలను సందర్శించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. మందులను నిల్వ ఉంచే డ్రగ్ స్టోర్ రూం అస్తవ్యస్తంగా ఉండడం పట్ల స్టాఫ్ నర్సును మందలించారు. మధుమేహం, మలేరియా,డెంగీ వంటి వ్యాధుల నిర్ధారణ, వాటి బారిన పడిన వారికి అందిస్తున్న చికిత్సల గురించి స్టాఫ్ నర్సును ప్రశ్నిస్తూ సమాధానాలు రాబట్టారు. కొన్ని రకాల ఔషధాల కాల పరిమితి ముగియనున్నట్లు గమనించిన కలెక్టర్, తక్షణమే ఇండెంట్ పంపించి అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. శీతలీకరణలో ఉంచాల్సిన ఔషధాలను ఫ్రిడ్జ్ లలోనే భద్రపరచాలని అన్నారు. గర్భిణీలకు ఏ.ఎన్.సీ చెకప్ లు క్రమం తప్పకుండా నిర్వహించాలని, హై రిస్క్ కేసులను ఏరియా హాస్పిటల్ కు రిఫర్ చేయాలని, ఈ.డీ.డీ క్యాలెండర్ ను పక్కాగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని సూచించారు. తాను మళ్లీ ఆకస్మిక తనిఖీకి వస్తానని, పరిస్థితిలో మార్పు కనిపించకపోతే చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు.

మహాత్మ జ్యోతిరావ్ పూలే స్మారక ప్రజ్ఞా పాటవ పోటీలను జయప్రదం చేయాలి

సిరికొండ నవంబర్ 21 (జనం సాక్షి)

సామాజిక సమానత్వం, విద్యా వికాసం, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు, భారత సామాజిక విప్లవోద్యమ పితామహుడు, సత్యశోధక్ సమాజ్ వ్యవస్థాపకుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే వర్ధంతి (నవంబర్ 28)ని పురస్కరించుకొని, సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నవంబర్ 23న సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించే సిరికొండ మండలస్థాయి మహాత్మ జ్యోతిరావ్ పూలే స్మారక ప్రజ్ఞా పాటవ పోటీలను జయప్రదం చేయాలని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య తెలిపారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి, తార్కిక విశ్లేషణ, సామాజిక బాధ్యత, పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజాన్ని అర్థం చేసుకునే విజ్ఞానాన్ని; ప్రశ్నించే తత్వాన్ని; మార్పును తీసుకురాగల ఆలోచనా విధానాన్ని పెంపొందించాలన్నది మహాత్మా పూలే ఆశయమని, ఆ స్ఫూర్తిని విద్యార్థుల్లో నింపే దిశగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీల్లో భాగంగా వ్యాసరచన, చదరంగం (చెస్), చిత్రలేఖనం, పాటలు, జనరల్ నాలెడ్జ్ పోటీ పరీక్షలను నిర్వహించనున్నారు. వ్యాసరచనలో 'విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం', చిత్రలేఖనంలో 'నీటిని పొదుపు చేద్దాం ? భవిష్యత్తును కాపాడుదాం' అనే అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. చదరంగం పోటీని ఓపెన్ టోర్నమెంట్‌గా నిర్వహించనుండగా, పాటల పోటీలో సామాజిక స్పృహ, తెలంగాణ జానపద, దేశభక్తి గీతాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. జనరల్ నాలెడ్జ్ పరీక్షలో కరెంట్ అఫైర్స్, చరిత్ర, భూగోళశాస్త్రం, విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, సంస్కృతి, ప్రముఖ మహనీయులకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు ఉంటాయి.సిరికొండ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించి, ఈ పోటీలకు పంపించాలని విజ్ఞప్తి చేయడమైనది.

వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ఆన్ ఇండియన్ కాన్స్టిట్యూషన్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 జనం సాక్షి:

తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ - ఎఎ ఆధ్వర్యంలో 20 నవంబర్ 2026న "రాజ్యాంగ విలువలు, యువ పౌరుల విధులు మరియు బాధ్యతలు" అనే అంశంపై డైలాగ్ పోటీ, 21 నవంబర్ 2026న "రాజ్యాంగ అమలుపై ఆధునిక రాజకీయాల ప్రభావం" అనే అంశంపై డిబేట్ నిర్వహించినట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ సిహెచ్ నర్సయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు మరియు అధ్యాపకులు చురుకుగా పాల్గొని రాజ్యాంగాన్ని తెలుసుకోవడం, దాని విలువలను కాపాడటం, ప్రాథమిక విధులను పాటించడం మరియు వికసిత్ భారత్ ఏ2047 కు తోడ్పడటంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ నర్సయ్య, వాలంటీర్స్ అక్షయ్ ,ప్రీతం,అనిల్ ,సమీర్, మణిచంద్ర,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



గోవింద నామ స్మరణతో మార్మోగిన నింబాచలం

భీంగల్ నవంబర్ 21 జనంసాక్షి:



ప్రతి యేటా లింబాద్రి గుట్టపై జరుగుతున్న శ్రీ వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ రోజు నింబాచల గిరి ప్రదక్షిణ జరిగింది. నింబాచల గిరి ప్రదక్షిణ చేయడం ద్వారా మోక్షం తో పాటు కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తులు నమ్ముతారు. లింబాద్రి గుట్టపై శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శ్రీ లక్ష్మీ నరసింహుని ఆయుధం అయిన శ్రీ చక్ర స్వాముల వారిని గిరి ప్రదక్షిణ గావించారు. శ్రీ వారి ఉత్సవ యాగ సంరక్షణమునకు శ్రీ చక్ర స్వాముల వారిచే నింబాద్రి కొండ ప్రదక్షిణ జరుపుతారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ చక్ర స్వాముల వారిని పల్లకిలో పుష్పాలంకృతులను చేశారు. మేళతాళాలు, భాజ భజంత్రిలు, మంగళ హరతులు వెంటరాగ వివిధ మైన భగవంతుని సంకీర్తనలతో భక్త జనులు గోవింద నామస్మరణ తో వెంట నడువగా కొండ ప్రదక్షిణ గావించారు. వేలాది మంది భక్తులు గోవింద నామ స్మరణ చేయగా క్షేత్రం అడవులు, కొండలు పులకించి పోయాయి.నవాహ్నిక క్రియా రూపమున ప్రకాశించే ఇట్టి మహోత్సవము నందు సాక్షాత్తు శ్రీ లక్ష్మీ నృసింహుని నివాస స్థలమైన నింబగిరి కొండపై జరిగిన శ్రీ చక్ర స్వాముల గిరి ప్రదక్షిణము చేయుటకు వచ్చిన భక్తుల జీవితం ధన్యం అవుతుంది. గిరి ప్రదక్షిణ చేసిన భక్తుల మనోభిష్టము లను ఆ లక్ష్మీ నృసింహుడు నేర వేర్చి ఆయురారోగ్యాలు, సంపాదన చేకూర్చుతాడని భక్తుల నమ్మకం.

తులసి వివాహం..

స్వామి యోగ నిద్ర నుండి మేల్కొనిన పర్వదినం పురస్కరించుకొని విష్ణు, ప్రభోదోత్సవం తో పాటు శ్రీ తులసి వివాహం జరిపారు. మొదట తులసి, విష్ణువు కు ఆసనాది మంత్ర పుష్పాంతము వరకు షోడశోపచార పూజ నొసంగి, వాద్య ఘోషములచే స్వామి ని మేల్కొలిపారు. స్వామి ని ప్రార్తించి పుష్పాంజలి సమర్పించారు. తదుపరి శాస్త్ర విధిగా తులసీ, విష్ణువు ల వివాహం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పొన్నం సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ కు బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఎస్సై లు, సివిల్ పోలీసులు, మహిళ పోలీసులు బందోబస్త్ లో పాల్గొన్నారు.

11వ వార్డులో నూతన పెన్షన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్



మెట్‌పల్లి: నవంబర్ 21, జనం సాక్షి :-

మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెంకట్రావుపేట 11వ వార్డులో నూతనంగా మంజూరైన పెన్షన్ల ప్రొసీడింగ్స్‌ను వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ లబ్ధిదారులకు అందజేశారు. పెన్షన్లు మంజూరైన శుభసందర్భంగా లబ్ధిదారులను శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వీట్లు పంపిణీ చేసి తన ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా రెబ్బాస్ మహేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్‌ల సహకారంతో వార్డులో అర్హులైన వారికి పెన్షన్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. పెన్షన్లు వృద్ధులు, వితంతువులు, గీత కార్మికులకు ఆర్థిక భరోసానిస్తూ వారి జీవనానికి అండగా నిలుస్తాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా తన కృషి కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు బూరం రాజేష్, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బేడుగం రాజశేఖర్, కొమిరెడ్డి మోహన్ రెడ్డి, బైనా శ్రీనివాస్, ఎండీ ముబీన్, బేడుగం నరేందర్, గోపినేని కుమార్, గోపినేని నాగరాజు, డీకొండ రణధీర్, జక్కుల నాగేష్ తదితర గ్రామస్థులు, వార్డు ప్రజలు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్ రావు..

కోరుట్ల, నవంబర్ 21, జనం సాక్షి :-

కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో కోరుట్ల పట్టణం చెందిన 80 మంది లబ్ధిదారులు మరియు కోరుట్ల మండల పరిధిలోని 127 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను తెలంగాణ రాష్ట్ర తొలి వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని, ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, కోరుట్ల మండల ఓఖఆ మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వివిధ గ్రామాల సర్పంచులు, కోరుట్ల పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బండి సంజయ్ కుమార్ మహాపాదయాత్ర విజయవంతం చేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోన గోపి

ముస్తాబాద్ నవంబర్ 21 (జనం సాక్షి)

ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు శ్రీ సొల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో గూడెం మహేశ్వర గార్డెన్‌లో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి , జిల్లా ప్రధానకార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సమావేశంలో ఈ నెల 23వ తేదీన కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించనున్న మహాపాదయాత్రకు సంబంధించిన సన్నాహాలపై చర్చించడం జరిగింది.ఈ మహాపాదయాత్రకు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ గారు ముఖ్య అతిథిగా విచ్చేయనున్న నేపథ్యంలో, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సమావేశంలో పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని



విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు.ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి , నక్కదాసరి రవి,మెంగని శ్రీనివాస్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,మాజీ అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి,మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,బుచ్చేలి మహేశ్వరి,బఇ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మీస స్వామి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పొన్నాల సత్యం రెడ్డి,చిట్టీనేని శ్రీనివాస్ రావు, జిల్లెల్ల మల్లేశం,ఉపసర్పంచ్ లు నక్క రాజు,బట్టు నవీన్,జనార్దన్,మండల ఉపాధ్యక్షులు బెదుర ప్రశాంత్,కాసోడి రమేష్,బాధ నరేష్,చిగురు వెంకన్న,శక్తికేంద్ర ఇంచార్జిలు దీటి సత్తయ్య,శ్రావణ్, నవీన్, తిరుపతి,బూత్ అధ్యక్షులు పున్నం అనిల్, కర్ణాకర్,బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మహా పాదయాత్రను విజయవంతం చేయాలి



ఇల్లంతకుంట, నవంబర్ 21 (జనంసాక్షి):

మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్, మహిళా మోర్చా నాయకురాలు గంగిపల్లి అంజలి హాజరయ్యారు.

ఈ సందర్భంగా దుర్శెట్టి సంపత్ మాట్లాడుతూ కరీంనగర్‌లో నిర్వహించనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగ విరుద్ధ శక్తులను ఎదుర్కొనేందుకు యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా మహా పాదయాత్రలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, మేకల మల్లేశం, అమ్ముల అశోక్, మామిడి హరీష్, అసెంబ్లీ కో-కన్వీనర్ బత్తిని స్వామి, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, మండల ప్రధాన కార్యదర్శులు కరికె నవీన్ కుమార్, పినికాని అనిల్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మారవెల్లి దివ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు మంత్రి అరుణ్, మండల ఉపాధ్యక్షులు పండుగ లక్ష్మణ్, కూనబోయిన బాలరాజ్, మండల కోశాధికారి పిల్లి గోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆరవ డివిజన్లో రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో నూతన వంటశాల

షెడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ చేసిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 జనంసాక్షి :



నిజామాబాద్ నగరంలోని ఆరవ డివిజన్లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నూతన వంటశాల షెడ్డు నిర్మాణానికి శనివారం టి పి సి సి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ,భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ కూరగాయల ఉమారాణి, డిసిసి అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి, నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, రాజిరెడ్డి రాంభూపాల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఇందిరమ్మ జీవిత బీమాలో నమోదు చేసుకోవాలి

నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి జనంసాక్షి



ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభించడం జరిగింది ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీలో కుటుంబ జీవిత బీమా అందరు సద్వినియోగం చేసుకోవాలని

బీమా పథకము తేదీ 20 నవంబర్ మండలంలో గంగారం తండాలో ప్రారంభించడం జరిగింది ఈ రోజు కూడా అక్కడ నమోదు చేసుకున్నారు చేయడం జరుగుతుంది కావున గ్రామస్తులు గౌరవ సర్పంచులు సెక్రెటరీలు మీ మీ గ్రామాల్లో పెద్ద మొత్తంలో చాటింపు మీ విలేజ్లో చాటింపు చేయించాలని ప్రజలకు తెలిసే విధంగా ప్రయత్నం చేయాలని ప్రతి ఒక్కరికి గ్రామ సర్పంచ్ చొరవ తీసుకొనితర్వాత దండోరా చేయించగలరని మనవి దీనికి అర్హత 18 నుండి 59 సంవత్సరాల వరకు దీనికి ప్రధాన ఇంటి యజమాని అర్హుడు లేనిచో వాళ్ల ఫ్యామిలీ పైన ఇన్సూరెన్స్ చేయబడును ఇన్సూరెన్స్ చేసుకునే వ్యక్తి గ్రామపంచాయతీ తప్పనిసరి వచ్చి ఈ ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అనంతరావు తెలియజేశారు.

విద్యుత్ వైర్లు తగిలి గడ్డి కట్టలు దగ్ధం..

గాంధారి జనం సాక్షి :



విద్యుత్ వైర్లు తాకి గడ్డి కట్టలు పూర్తిగా తగలబడిపోయిన సంఘటన లో ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా త్రుటిలో బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే గాంధారి మండలంలోని మాతృ సంగెం గ్రామానికి చెందిన చిన్నోళ్ల సాయిలు తన పంట పొలం నుంచి ట్రాక్టర్ లో ఇంటి వరకు గట్టి కట్టలను తీసుకువెళ్తున్న తరుణంలో వదులుగా ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో మంటను ఆర్పేందుకు ఎంత ప్రయత్నించిన గడ్డి కట్టలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ సందర్భంగా రైతు సాయిలు మాట్లాడుతూ ఇకనైనా కరెంటు స్తంభం నుంచి కరెంటు స్తంభం వరకు ఉన్న విద్యుత్ వైర్లు బదులుగా కాకుండా టైట్గా ఉండేట్టు చూడాలని దాదాపు 50 వేల రూపాయల నష్టం జరిగిందని రైతు తన ఆవేదన వ్యక్తం చేశాడు. ఇకనైనా అధికారులు స్పందించి విద్యుత్ వైర్లను సరిచేయాలని రైతు కోరుతున్నారు.

నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలి

పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు ఆకుల అరుణ డిమాండ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 జనంసాక్షి:

నిజామాబాద్ నగరంలోని ప్రగతీ శీల మహిళ సంఘం (పి ఓ డబ్ల్యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా ధర్నాచౌక్ లో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని నిరసన తెలియజేయటం జరిగింది.ఈ సందర్భంగా పి వో డబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల అరుణ , భారతి లు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల మహిళా కార్మికులు చాలా నష్టపోతున్నారనీ,అలాగే ప్రజలు నష్టపోతున్నారనీ,రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్నవారికి ప్రతి నెల 6 కిలోలకు బదులుగా ప్రతి ఒక్కరికి 10 కిలోల బియ్యం ఇచ్చి తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే కొంతమంది దళారులు బియ్యాన్ని ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నారు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ నగర అధ్యక్షులు లక్ష్మి. పిఓడబ్ల్యూ నగర కార్యదర్శి సంజన నగర నాయకులు మాషాల్కర్ సురేఖ, రేఖ,బదార బేగం, సునీత, రాజమణి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



నేడు జరిగే అగ్గు ఎర్రన్న సంతాప సభను విజయవంతం చేయండి

ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్యా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 జనం సాక్షి:



రైతు ఉద్యమ నాయకుడు,ప్రజల మనిషి అమరుడు అగ్గు ఎర్రన్న సంతాప సభను మోపాల్ మండల కేంద్రంలో ఈనెల 22న ఆదివారం జిల్లా కార్యవర్గం తరఫున నిర్వహిస్తున్నామని సభను విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు సంఘ కార్యకర్తలు ,ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య కోరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో సాయినగర్ లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది.అనంతరం మాట్లాడుతూ ఎర్రన్న జీవితకాలం రైతాంగ సమస్యలపై పోరాడిన యోధుడని వారన్నారు ,సంతాప సభకు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, నగర కార్యదర్శి నీలం సాయిబాబా,నుడా చైర్మన్ కేశ వేణు హాజరవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, సహాయ కార్యదర్శి చిన్నయ్య, జిల్లా నాయకులు గంగాధర్,పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్,నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్,పి వై ఎల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి ధాన్యం కేంద్రంలో
రైతుల దోపిడీ : బీఎస్పీ ఆగ్రహం



రుద్రంగి నవంబర్ 21 (జనంసాక్షి)
మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులను అధికారులు తీవ్రంగా మోసం చేస్తున్నారని బీఎస్పీ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కట్కూరి శంకర్ మండిపడ్డారు.రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాల్సిన కేంద్రంలో సాకులు చెప్పి వెనక్కి పంపుతున్నారని, దీంతో రైతులు తక్కువ ధరకు ప్రైవేటు దళారులకు అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై జరుగుతున్న ఈ దోపిడీపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రుద్రంగి కేంద్రంలో కొనుగోలు వేగవంతం చేసి ప్రతి గింజా మద్దతు ధరకు కొనాలన్నారు. లేదంటే బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ జీవిత బీమా అందేలా చూడాలి
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు శ్రీనివాస్ రెడ్డి



తంగళ్ళపల్లి, నవంబర్ 21, జనంసాక్షి.
తంగళ్ళపల్లి మండలం, మండే పెల్లి గ్రామంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు తీరును వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా చూడాలన్నారు. కుటుంబ పెద్ద కోల్పోయి ఆర్థికంగా చితికిపోయే పేద కుటుంబాలకు అండగా నిలవాలని సదుద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి, ప్రజా ప్రభుత్వంలో ఈ బీమా పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. సాంకేతిక కారణాలతో అర్హులైన ఏ ఒక కుటుంబం కూడా ఈ పథకానికి దూరం కాకూడదని వందకు వందశాతం నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మండేపల్లి గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎవరైనా వివరాలు నమోదు చేసుకోకపోతే వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దొంతుల రమేష్, సర్పంచ్ గాదగోని సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పరీక్షల ఒత్తిడిని అధిగమించేందుకు..
- ధ్యానం ఎంతో అవసరం - ప్రిన్సిపల్ సంజీవయ్య..

గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) లోని స్టూడెంట్ కౌన్సిలర్స్ ఆధ్వర్యంలో, శ్రీ రామకృష్ణ మిషన్ హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ప్రతినిధులచే విద్యార్థుల: పరీక్షలు – ఒత్తిడి అనే అంశంపై ప్రత్యేక అవగాహన, ధ్యాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల సమయంలో అనవసరమైన ఆందోళనకు, మానసిక ఒత్తిడికి గురికాకూడదని సూచించారు. ప్రశాంతమైన మనస్సుతో చదివినప్పుడే జ్ఞాపకశక్తి పెరుగుతుందని, ధ్యానం వల్ల ఏకాగ్రత సిద్ధిస్తుందని తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు ఇలాంటి మానసిక వికాస కార్యక్రమాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం హార్ట్‌ఫుల్‌నెస్ ప్రతినిధులు విద్యార్థులతో ప్రత్యక్షంగా ధ్యానం చేయించి, పరీక్షల భయాన్ని జయించే మెలకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ ప్రతినిధులు ఆనంద్, స్వామి , లక్ష్మణ్, కళాశాల సీనియర్ అధ్యాపకులు శ్రీనివాస్, స్టూడెంట్ కౌన్సిలర్లు జీడి.కనకయ్య, పరాంకుశం శ్రీగోదా, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దేవిదాస్ , కళాశాల అధ్యాపకులు రమాదేవి, జగదీశ్వరి, అస్మా, కోరే శ్రీనివాస్, సతీష్, మిటుకు రామ్మూర్తి అబుసాహెబ్, మహమ్మద్ రఫీ, అల్తాఫ్ ఖాన్ , విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం
నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు :ఎమ్మార్వో శ్రీనివాస్



మల్యాల నవంబర్ 21 (జనంసాక్షి)
మల్యాల మండలంలోని రామన్నపేట గ్రామంలో సర్పంచ్ వాకులాభరణం మౌర్య,తాటిపల్లిలో గ్రామంలో సర్పంచ్ మిట్టపల్లి లత మరియు లంబాడిపల్లిలో గ్రామంలో సర్పంచ్ మరాఠి సంధ్యారాణి శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధర క్వింటాలుకు 2461రూ మరియు బోనస్ 500రూ పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి,ఆర్.ఐ తిరుపతి,ఏపీఎం దేవరాజ్,సీసీలు కృష్ణ మోహన్,గంగరాజం, మల్లేశం,గ్రామాల ఏఈఓలు,జిపిఓలు పంచాయతీ కార్యదర్శులు,నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,జంగిలి హన్మంతు,ఇట్టిరెడ్డి అంజిరెడ్డి, మరాఠి సత్తయ్య,నక్క అనిల్,గ్రామ సంఘాల లీడర్లు, వివోఏలు కొనుగోలు కమిటి నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.



చాకలివానిపల్లి నూతన మత్స్య పారిశ్రామిక సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

గన్నేరువరం, నవంబర్ 21 (జనంసాక్షి):
గన్నేరువరం మండలంలోని చాకలివానిపల్లి గ్రామంలో నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను శనివారం సొసైటీ సంఘం ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. అధ్యక్షులుగా కూన సంపత్, ఉపాధ్యక్షులుగా బోయిని బాలయ్య, కార్యదర్శిగా కూన రామకృష్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా కూన శ్రీధర్, ముద్దారవేణి తిరుపతి, కూన రాజు, కూన విజయ్, బోయిని రాజేశం, కూన శేఖర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ... సంఘ బలోపేతానికి, సభ్యుల సంక్షేమానికి, సంఘ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమా దరఖాస్తుల నమోదులో తప్పులు దొర్లకుండా చూడాలి
దరఖాస్తుల స్వీకరణ, డాటా ఎంట్రీని పరిశీలించిన ఎంపీడీవో ప్రియాంక



కమాన్ పూర్, నవంబర్ 21, (జనంసాక్షి) : డాటా ఎంట్రీలో తప్పులు జరగకుండా చూడాలని కమాన్ పూర్ ఎంపీడీవో సాధీనేని ప్రియాంక ఆపరేటర్లకు సూచించారు. ఇంటి యజమాని వస్తేనే దరఖాస్తు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ, డాటా ఎంట్రీని ఎంపీడీవో ప్రియాంక పరిశీలించారు. కుటుంబంలో బీమా చేయించుకున్న వ్యక్తి సహజంగా లేదా ప్రమాదవశాత్తు చనిపోతే కుటుంబానికి రూ. 5 లక్షలు వస్తాయని, ప్రీమియం పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది. లబ్ధిదారులు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకానికి దరఖాస్తులను సమర్పించి, సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

తీర్మాన్ పల్లి లో రోడ్డులో మరుగుదొడ్ల నిర్మాణం పట్టించుకోని పాలకులు

ఇందల్వాయి నవంబర్ 21 జనం సాక్షి
ఇందల్వాయి మండలంలోని తీర్మాన్ పల్లి గ్రామంలో ఎస్సీ వార్డులో రోడ్డులో మరుగుదొడ్లు నిర్మాణం చేసి రోడ్డును కబ్జా చేస్తున్న పాలకులు కానీ అధికారులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని అదే గ్రామానికి చెందిన తెడ్డు పుష్పలత ఆరోపించారు, ఈ మేరకు ఇందల్వాయి తాసిల్దార్ బాలయ్యకు, ఎంపీడీవో అనంతరావుకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఎస్సీ వార్డులో అక్రమంగా రోడ్డులో తెడ్డు అబ్బయ్య, తెడ్డు పెద్దబ్బాయి, తెడ్డు మహేందర్, అక్రమంగా రోడ్డు కబ్జా చేయడానికి పూనుకుంటూ ముందు జాగ్రత్తగా రోడ్డుపై మరుగుదొడ్లు నిర్మించుకొని వాడుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే సర్పంచ్ చర్యలు తీసుకొని రోడ్డును క్లియర్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు, దీనిపై మండలంలో వివిధ శాఖలకు చెందిన అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకున్న నాథుడే లేడని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు, దీనిపై పంచాయతీ కార్యదర్శి తో పాటు ఎంపీడీవో అనంతరావుకు సైతం సమాచారం ఇచ్చిన కనీస స్పందన లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కల్పించుకొని రోడ్డును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెడ్డు పుష్పలత కోరారు, ఈ మేరకు పంచాయతీ సిబ్బంది సైతం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు,

అంజన్న నిజరూప దర్శనం పూర్వజన్మ సుకృతం : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మల్యాల నవంబర్ 21 (జనంసాక్షి)
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానమునందు సుమారు 60 సంవత్సరాల అనంతరం నిర్వహిస్తున్న శ్రీ స్వామివారి చందనోత్సవము మహా సంప్రోక్షణ మహోత్సవాల సందర్భంగా శ్రీ స్వామివారి నిజరూప దర్శనాన్ని శనివారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు.ఆలయ ఈవో అంజనా రెడ్డి అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఈవో శాలువాతో సత్కరించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో 60 ఏళ్ల తర్వాత అర్చకులు, అధికారుల సూచనలు, నిబంధనల ప్రకారం భక్తులకు శాస్త్రీయ పద్ధతిలో నిజరూప దర్శనం కల్పిస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో ఎలాంటి కరువు కాటకాలు లేకుండా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో అర్చకులు ప్రజాప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రాణాలను కాపాడే సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

గోదావరిఖని, జనంసాక్షి :
అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు హృదయ-శ్వాస పునరుద్ధరణ (సి పి ఆర్)పై ప్రతి ఒక్కరి కి ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా వైద్య విద్యార్థులు, పోలీసు సిబ్బందితోపాటు సుమారు 1000 మంది విద్యార్థులకు రామగుండంలోని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్)లో డాక్టర్ శివరంజని సంతోష్ సీపీఆర్ పై సులువుగా అర్థమయ్యేలా శిక్షణా ఇచ్చారు. గుడ్ విల్ ఫౌండేషన్ తెలంగాణ సహకారంతో నిర్వహించిన సిపిఆర్ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రమాదాలు,ఆకస్మిక గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితుడికి వైద్య సహాయం అందేలోపు సీపీఆర్ చేయడం ఎంతో కీలకమని తెలిపారు. సరైన సమయంలో, సరైన పద్ధతిలో సీపీఆర్ అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని



అన్నారు.సీపీఆర్ శిక్షణను కేవలం తమపని ప్రదేశంలోనే కాకుండా,బయట కూడా అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సీపీఆర్ చేసే విధానాన్ని ప్రతి ఒక్కరూ పూర్తిగా నేర్చుకోవడంతో పాటు,అవసరమైన సమయంలో ధైర్యంగా స్పందించాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో తొలి స్పందన చాలా ముఖ్యమని,వైద్య సహాయం అందేలోపు సీపీఆర్ అందించడం ద్వారా ఒక ప్రాణాన్ని నిలబెట్టే అవకాశం ఉంటుందని సీపీ తెలిపారు.అందుకే ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.
అనంతరం విద్యార్థులు,పోలీస్ సిబ్బందికి సీపీఆర్ ప్రాథమిక విధానాలను వివరించి,డమ్మీపై ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. విద్యార్థులు,పోలీస్ సిబ్బందితో కలిసి సీపీ స్వయంగా సీపీఆర్ చేస్తూ శిక్షణలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,డాక్టర్ దయాల్ సింగ్, డాక్టర్ హిమబిందు, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ లింగమూర్తి,ఆర్ఐ శేఖర్,ఎస్ఐలు మనోహర్, రాజశేఖర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



గునుకుల కొండాపూర్ మహిళా మత్స్య సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

గన్నేరువరం, నవంబర్ 21 (జనంసాక్షి):
గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కె-687 కు శనివారం నిర్వహించిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. అధ్యక్షులుగా గూడెల్లి రజిత - మల్లేశం, ఉపాధ్యక్షులుగా బచ్చంటి అంజవ్వ - శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చిట్టవేణి స్వరూప - నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా చోక్కుల సమ్మవ్వ, చోక్కుల వజ్రవ్వ, చోక్కుల మంజుల, చోక్కుల భాగ్యవ్వ, బల్ల స్వరూప, దామరజత లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. సంఘ బలోపేతానికి, సంఘ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎలక్షన్ అధికారి రూపేష్ ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గునుకుల కొండాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు, మహిళా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యాదానం మహాదానం..

ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుకు నీడ సంస్థ అండ..

గొప్ప మనసు చాటుకున్న దాతలు..

గోదావరిఖని, జనంసాక్షి:
ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో నీడ స్వచ్ఛంద సేవా సంస్థ విద్యా సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తోందని సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ తెలిపారు.గోదావరిఖనికి చెందిన దివంగత తాడూరి శ్రీనివాస్ కుమార్తెలైన తాడూరి సమన్విత (8వ తరగతి), తాడూరి అవంతిక (7వ తరగతి) అడ్డగుంటపల్లిలోని ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. వీరి పాఠశాల ఫీజులను నీడ సంస్థ ద్వారా వరుసగా రెండో సంవత్సరం కూడా



అలుగుబెల్లి వేణు గోపాల్, పులి ధీరజ్ (ఎన్ఆర్ఐ? ఆస్ట్రేలియా) చెల్లించి తమ ఉదారతను చాటుకున్నారు.2025?2026 విద్యా సంవత్సరంలో ప్రారంభమైన ఈ సహాయాన్ని 2026?2027లో కూడా కొనసాగించడం అభినందనీయమని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. విద్యాదానం ఒక చిన్నారి భవిష్యత్తును వెలుగునిచ్చే గొప్ప బహుమతని, మరింత మంది దాతలు నిరుపేద విద్యార్థుల చదువుకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా దాతలిద్దరికీ నీడ స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాఫిక్ పై విద్యార్థులకు అవగాహన

ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి సైంట్ క్లియర్ పాఠశాలలో అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ పై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు.
విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పైన, రోడ్డుమీద ఉండే జీబ్రా క్రాస్ లైన్ ల మీద, రోడ్డుమీద ఎలా మెలగాలి, తల్లిదండ్రులకు ఎలా తెలియజేయాలి, తల్లిదండ్రులు టూవీలర్ పై వెళ్లే ముందు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ అయితే సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ డొమినిక్,స్కూల్ టీచర్స్ , ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



సర్ పై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు బండి సంజయ్ చేపట్టిన

మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

సిద్దిపేట జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్

సైదాపూర్ నవంబర్ 21 (జనం సాక్షి)



సర్ పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి, ప్రజలకు వాస్తవాలను వివరించాలనే లక్ష్యంతో పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ నెల 23వ తారీఖున కరీంనగర్‌లో చేపట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేయడానికి సైదాపూర్ మండలంలో మండల అధ్యక్షులు దెంచనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథిగా మండల ప్రభారి సిద్దిపేట జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ పాల్గొని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, సొసైటీ డైరెక్టర్లు, జిల్లా పదాధికారులు, మండల పదాధికారులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, బూత్ పదాధికారులు మరియు పార్టీ కార్యకర్తలు హాజరై మహా పాదయాత్ర విజయవంతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు.
పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు సర్ పై సరైన అవగాహన కల్పించి, మహా పాదయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు అధికారులకు ఆహ్వానం

ఇల్లంతకుంట, నవంబర్ 21 (జనంసాక్షి):
ఈ నెల 26న ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల అభివృద్ధి ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని పలువురు అధికారులను నిర్వాహకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వై. శశికళ, ఎస్సై ఉపేంద్ర చారి, ఎంఈఓ, ఏపీఎం, ఏఓలను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి ఐక్య వేదిక అధ్యక్షుడు సావనపెల్లి రాకేష్, అధికార ప్రతినిధి ఏనుగుల లింగన్న, ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ్రెడ్డి రాజు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి బర్ల భానుచందర్ మాదిగ, నాయకులు కత్తి పరశురాములు గౌడ్, బొక్కల జగన్, సుంకపాక రవి, తడ్కపెల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మహిళ భద్రతపై విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి:షీ టీం ఎస్సై ప్రమీల

తంగళ్ళపల్లి, నవంబర్ 21. జనంసాక్షి: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతి రోజూ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తున్నా మని షీ టీం ఎస్సై ప్రమీల తెలిపారు. విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్ నెంబర్ 1930,ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టం నెంబర్.112 ,టి- సేఫ్, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. షీ టీమ్ బృందం శనివారం రోజున తంగళ్ళపల్లి మండలం, జిల్లెల్ల, నేరల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల,



మండల పరిషత్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు..సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, రవి. సిబ్బంది ప్రియాంక, శ్రీలత, శ్రీనివాస్‌తో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

గుండ్లపల్లి ఎక్స్ రోడ్డులో ఘనంగా ముదిరాజ్ జెండా ఆవిష్కరణ

గన్నేరువరం, నవంబర్ 21(జనంసాక్షి):
ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి ఎక్స్ రోడ్డులో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముదిరాజ్ సోదరులు పెద్ద ఎత్తున హాజరై జెండా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజ్ సోదరులందరికీ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం, జెండా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ జెండా పండుగ మనలో కొత్త పోరాట స్ఫూర్తిని నింపాలని, దశాబ్దాలుగా రిజర్వేషన్ల కోసం విజ్ఞప్తులు చేస్తూ ఎదురుచూస్తున్న మనం, ఇకపై పోరాట పంథాను మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి రిజర్వేషన్ సాధించుకోవాలంటే కేవలం విజ్ఞప్తులతో సరిపెట్టకుండా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మన హక్కుల సాధన కోసం ఉద్యమ వేడిని పెంచుతూ, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, న్యాయమైన డిమాండ్లను సాధించుకునే దిశగా ముందుకు సాగాలన్నారు. మన ఐక్యతే మన బలం, మన ఉద్యమమే మన హక్కుల సాధనకు మార్గమని, తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజులందరూ మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక జిల్లా నాయకులు చింతల అనిల్ కుమార్, గూడెల్లి తిరుపతి, గూడెల్లి ఆంజనేయులు, గుండ్లపల్లి ఎక్స్ రోడ్ ముదిరాజ్ అధ్యక్షులు చింతల



రాజనర్స్, చింతల రవి, ముదిరాజ్ కుల బంధువులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగులు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలి

○ సింగరేణి అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి

గోదావరిఖని, జనంసాక్షి :



సింగరేణి ఆర్జీ. వన్ మాజీ ఉద్యోగులు పెన్షన్ కు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉందని అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సంవత్సరం పెన్షన్ కోసం మాజీ ఉద్యోగులందరూ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందని తిరుపతి పేర్కొన్నారు.అందుకుగాను సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో సీ.ఎం.పి.ఎఫ్ వారిచే ఈనెల 23 నుండి 25 వరకు పెన్షన్ పొందే వారి కోసం ప్రత్యేక క్యాంపు జిఎం ఆఫీస్ ఆర్జీవన్ కార్యాలయంలో ఏర్పాటు చేశామన్నారు.ఈ క్యాంప్ ను మాజీ ఉద్యోగులు అందరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. క్యాంపుకు హాజరయ్యే మాజీ ఉద్యోగులు ఈ కింద తెలిపిన పత్రాలు తెచ్చుకోవాలని సూచించారు. పెన్షన్ పే ఆర్డర్ కాపీ,ఆధార్ కార్డు,బ్యాంకు డీటెయిల్స్, ఓటిపి కోసం సెల్ ఫోన్ తీసుకురావాలని తిరుపతి పేర్కొన్నారు.

చలో కరీంనగర్ మహాపాదయాత్రను విజయవంతం చేయాలి

○కాంగ్రెస్ హయాంలో చేసిన సర్ ప్రక్రియకు లేని వ్యతిరేకత ఇప్పుడెందుకు

○స్వాతంత్ర అనంతరం దేశంలో 8 సార్లు సర్ ప్రక్రియ..

○సర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి.. బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి..

తంగళ్ళపల్లి,నవంబర్ 21, జనంసాక్షి.
కరీంనగర్ లో ఈనెల 23న భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు వేన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలం, బద్దెనపల్లి,ఎస్ ఎస్ గార్డెన్ లో మండల స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముంజా శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఎనిమిది సార్లు సర్ ప్రక్రియ కొనసాగించారని వెల్లడించారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కూడా రెండుసార్లు సర్ ప్రక్రియ చేశారని అప్పుడు లేని వ్యతిరేకత ఇప్పుడు ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. మరణించినవారు, మన దేశ పౌరులు కాని వారివి మాత్రమే ఓట్ల



తొలగింపు చేపట్టారని తెలిపారు. ఈ ప్రక్రియ పై ప్రజలను చైతన్యపరిచే విధంగా కరీంనగర్ లో కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ హాజరవుతారని అన్నారు. ఈ మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు మండలంలోని బిజెపి నాయకులు,కార్యకర్తలు ప్రజలకు సర్ ప్రక్రియపై అవగాహన కల్పించి ఈ మహా పాదయాత్రకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో,మైనారిటీ మోర్చా అధ్యక్షులు సబీర్ ,బీజేపీ మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు గుర్రం అనసూర్య ,జిల్లా మీడియా కన్వీనర్ కసుగంటి రాజు,కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి సూరుకొంటి తిరుపతి రెడ్డి,బఇ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు కొంకటి వేణు,మండల ప్రధాన కార్యదర్శి కోస్ని వినయ్,అంకుసాపురం సర్పంచ్ అంచ శ్రీనివాస్ రెడ్డి,దేశయపల్లి సర్పంచ్ రజిత రమేష్ , ఉప సర్పంచ్ లు,శక్తి కేంద్రం ఇంచార్జీలు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



హుస్నాబాద్ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధ్యాత్మిక బస్సు యాత్ర ఈ నెల 25న ప్రారంభం..

చిగురుమామిడి నవంబర్ 21(జనంసాక్షి):
భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)హుస్నాబాద్ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధ్యాత్మిక టూర్ ప్యాకేజీని ఏర్పాటు చేసినట్లు డిపో అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రత్యేక యాత్ర నవంబర్ 25, 2026 బుధవారం సాయంత్రం హుస్నాబాద్ డిపో నుండి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకునేలా ఈ ప్యాకేజీని రూపొందించినట్లు వివరించారు.

సందర్శించే ప్రముఖ పుణ్యక్షేత్రాలు:
ఈ యాత్రలో భాగంగా భక్తులు శ్రీశైలం, మహానంది,అహోబిలం,తిరుపతి, శ్రీకాళహస్తి, విజయవాడ (కనకదుర్గమ్మ ఆలయం)క్షేత్రాలను దర్శించుకోవచ్చు.

టికెట్ ధర మరియు బుకింగ్ వివరాలు:
టికెట్ ధర: ఒకరికి రూ. 4,000/– మాత్రమే.
సంప్రదించాల్సిన నంబర్:సీట్ల రిజర్వేషన్ మరియు ఇతర పూర్తి వివరాల కోసం 9951990992 నంబర్‌ను సంప్రదించాలని అధికారులు కోరారు.

ఎన్టీపీసీ..ఆర్ఎఫ్సీఎల్‌లో అమ్మోనియా గ్యాస్ లీకేజీపై మాక్ డ్రిల్

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా..

గోదావరిఖని, జనంసాక్షి :
అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు మాక్ డ్రిల్స్ కీలకమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని ఎన్టీపీసీ,ఆర్ఎఫ్సీఎల్ (ఆర్ ఎఫ్ సి ఎల్) పరిశ్రమలో అమ్మోనియా గ్యాస్ లీకేజీ సంభవించిన పక్షంలో చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర రక్షణ, సహాయక చర్యలపై ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్ఎఫ్సీఎల్, ఎన్టీపీసీ,సింగరేణి రెస్క్యూ బృందాల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రమాదకరమైన పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు సకాలంలో, సమర్థవంతంగా స్పందించకపోతే ప్రాణ,ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో భద్రతా సిబ్బంది అనుసరించాల్సిన విధానాలు,ప్రమాద తీవ్రతను నియంత్రించడం, బాధితులను సురక్షితంగా రక్షించడం వంటి అంశాలపై క్షేత్రస్థాయి ప్రాక్టికల్ అవగాహన కల్పించడమే మాక్ డ్రిల్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వివిధ విభాగాల సిబ్బంది సమన్వయంతో వేగంగా స్పందించే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.అలాగే భద్రతా ఏర్పాట్లలో ఉన్న లోపాలను ముందుగానే గుర్తించి,వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు.స్థానిక పోలీస్ యంత్రాంగం, పరిశ్రమల భద్రతా విభాగాలు,రెస్క్యూ బృందాలు,ప్రాజెక్టు నిర్వహణ సిబ్బంది మధ్య పరస్పర సమన్వయం మరింత బలోపేతం కావడానికి ఇటువంటి మాక్ డ్రిల్స్ ఎంతగానో దోహదపడతాయని సీపీ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే లక్ష్యంగా అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా, సంసిద్ధంగా ఉండాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఎన్టీపీసీ ఎస్ఐలు వెంకట స్వామి, స్రవంతి, ఆర్ఎఫ్సీఎల్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ఎన్టీపీసీ అధికారులు, రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు.





ఆపరేటర్‌గా మారిన సర్పంచ్..
ప్రజా సేవలో ఆదర్శం..!

ప్రజల కోసం స్వయంగా రంగంలోకి దిగిన రాణాపూర్ సర్పంచ్

మంథని, నవంబర్ 21 (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అరుదైన దృశ్యం కనిపించింది. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో గ్రామ ప్రజలకు 5 లక్షల రూపాయల బీమా ఆన్‌లైన్ చేసేందుకు గ్రామ సర్పంచ్ ఇటుకల స్రవంతి శ్రీకాంత్ (ఎంబీఏ) స్వయంగా ఆపరేటర్‌గా మారారు.

పదవి కాదు... సేవే ముఖ్యం

సర్పంచ్ అంటే కుర్చీలో కూర్చొని ఆదేశాలు ఇవ్వడమే కాదని, ప్రజలకు సేవ చేయడమే నిజమైన బాధ్యత అని స్రవంతి నిరూపించారు. దరఖాస్తుదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు తానే కంప్యూటర్ ముందు కూర్చొని ఒక్కొక్కరి వివరాలను ఓపికగా నమోదు చేశారు.

గ్రామస్తుల ప్రశంసలు

సర్పంచ్ స్వయంగా దరఖాస్తులు నమోదు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చదువుకున్న సర్పంచ్ ఉండటం గ్రామానికి గర్వకారణమని, ఆమె సేవా భావం అందరికీ ఆదర్శమని కొనియాడుతున్నారు.

మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేశ్ పిలుపు



గంభీరావుపేట నవంబర్ 21 (జనంసాక్షి);

భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో మహా పాదయాత్రకు సంబంధించిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ఇన్‌చార్జి, సిరిసిల్ల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు జలపతి రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్‌తో పాటు మిత్రపక్షాలు దేశవ్యాప్తంగా చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ, ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలన్నారు. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే లక్ష్యంతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పాల్గొననున్నట్లు తెలిపారు.ప్రజల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే సంకల్పంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. దేశం కోసం, మోదీ కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ మహా పాదయాత్రలో యువత, ప్రజలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సర్పంచులు మహేష్, రాజిరెడ్డి, బండ సుకన్య దేవయ్య, జిల్లా కార్మిక సెల్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు మలేష్ యాదవ్, విఘ్నేష్ గౌడ్, నాయకులు దేవేందర్ యాదవ్, గంట అశోక్, పత్తి స్వామి, దేవేందర్ గౌడ్, ఆంజనేయులు, సర్వోత్తమ్, కృష్ణ యాదవ్, దేవేందర్, తదితరులతో పాటు వివిధ గ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు వద్దు.. ఉన్నత చదివే ముద్దు..!

సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్



మంథని, నవంబర్ 21, (జనంసాక్షి) :

గ్రామాల్లో జరిగే బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా పై పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల పేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బాల్యవివాహాల వల్ల పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని వారికి సరైన వయసులో చదువు మీద దృష్టి పెట్టేలా అవగాహన పెంచడం మనందరి బాధ్యత అన్నారు. 14 ఏళ్ల లోపు పిల్లలు బడిలో చదువుకోవాలి తప్ప బయట పనుల చేయరాదు అని అలా చేసినట్లయితే తమకు సమాచారం అందిస్తే ప్రభుత్వం వారికి అన్ని సదుపాయాలు కల్పిస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, వార్డు మెంబెర్స్ ఫోరమ్ కమాన్ పూర్ మండల అధ్యక్షుడు ఇరుగురాల పరమేశ్వర్, కార్యదర్శి ప్రవళిక, సాధన ఎన్జీవో సిబ్బంది సౌజన్య, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమాను సద్వినియోగం చేసుకోవాలి

- పెంచికల్ పేట గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ



కమాన్ పూర్, నవంబర్ 21, (జనంసాక్షి):

నిరుపేద ప్రజలకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమాను సద్వినియోగం చేసుకోవాలని పెంచికల్ పేట గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నిరుపేద ప్రజలకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, కుటుంబ పెద్ద చనిపోతే వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరు ఈ పథకంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చొప్పరి శేఖర్ ,గ్రామ వార్డు సభ్యులు , పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మండల విద్యాధికారి కార్యాలయంలో
ఒలంపియాడ్ టేడ్,హెడ్,టాక్స్ పోటీలు

విద్యార్థులు ఇంగ్లీషు అభ్యసన పటన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి..

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం..

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కొట్టం రవీందర్ రెడ్డి..



జమ్మికుంట, నవంబర్ 21 (జనంసాక్షి):

విద్యార్థులు ఇంగ్లీష్ అభ్యసన పట్టణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని,ఇంగ్లీషులో నైపుణ్యాన్ని సాధిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కొట్టం రవీందర్ రెడ్డి చెప్పారు.శనివారం జమ్మికుంట మండల విద్యాధికారి కార్యాలయం నందు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జూనియర్ సీనియర్ విభాగంలో ఒలంపియాడ్ టేడ్ హెడ్ టాక్స్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో జూనియర్ విభాగంలో ఒలంపియాల్లో బి.మధు శ్రీ,కేజీబీవీ జమ్మికుంట సీనియర్ విభాగంలో ఎం.సాయి కృష్ణ,జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ జమ్మికుంట స్టోరీ టెల్లింగ్ జూనియర్ విభాగంలో పి. ప్రణీత,జెడ్ పి హెచ్ ఎస్ మడిపల్లి సీనియర్ విభాగంలో వి.శ్రీమాన్ జడ్పిహెచ్ఎస్ కోరపల్లి విద్యార్థులు విజేతలుగా నిలిచారు.జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కొట్టం రవీందర్ రెడ్డి,పాక కుమారస్వామి,శ్రీనివాస్, వట్టేపల్లి ప్రకాష్ ,రమేష్,పద్మ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

- పెద్ద చెరువులో నీటి నిల్వపై రైతులతో సమావేశం

ఎల్లారెడ్డి జనం సాక్షి నవంబర్ 21:

ఎల్‌నినో ప్రభావం కారణంగా భవిష్యత్తులో తలెత్తే నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని, ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు పెద్ద చెరువులో నీటి నిల్వలను పెంపొందించే అంశంపై రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పెద్ద చెరువులో నీటిని నిల్వ చేసి, మున్సిపాలిటీ పరిధిలోని ఫిల్టర్ బెడ్‌కు అవసరమైన నీటి లభ్యతను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు తాగునీటి సరఫరా అందించే విషయంపై చర్చించడం జరిగింది.తగు నీటికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, చెరువులో నీటి నిల్వకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.
ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ , ఏఈ , మున్సిపల్ కమిషనర్ రైతులు పాల్గొని నీటి నిల్వకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు.

ఇందిరమ్మ జీవిత బీమా దరఖాస్తుల నమోదులో తప్పులు దొర్లకుండా చూడాలి

దరఖాస్తుల స్వీకరణ, డాటా ఎంట్రీని పరిశీలించిన ఎంపీడీవో ప్రియాంక



కమాన్ పూర్, నవంబర్ 21, (జనంసాక్షి) :

డాటా ఎంట్రీలో తప్పులు జరగకుండా చూడాలని కమాన్ పూర్ ఎంపీడీవో సాధినేని ప్రియాంక ఆపరేటర్లకు సూచించారు. ఇంటి యజమాని వస్తేనే దరఖాస్తు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ, డాటా ఎంట్రీని ఎంపీడీవో ప్రియాంక పరిశీలించారు. కుటుంబంలో బీమా చేయించుకున్న వ్యక్తి సహజంగా లేదా ప్రమాదవశాత్తు చనిపోతే కుటుంబానికి రూ. 5 లక్షలు వస్తాయని, ప్రీమియం పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది. లబ్ధిదారులు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకానికి దరఖాస్తులను సమర్పించి, సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

బి జె పి కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం

కథలాపూర్ నవంబర్ 21 (జనంసాక్షి)

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ నవంబర్ 23వ తారీఖున "ప్రజాసమ్యాన్ని రక్షిద్దాం అరాచక వాదాన్ని అంతం చేద్దాం"అనే నినాదంతో మహా పాదయాత్ర నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపి జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబిన్ వస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమం కొరకై శనివారం రోజు కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో తాండ్రియాల ఎక్స్ రోడ్ జీకే ఫంక్షన్ హాల్లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది కరీంనగర్ లో జరిగే ఈ కార్యక్రమానికి మండలం నుండి పెద్ద మొత్తంలో యువకులు, దేశభక్తులు,నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ నంద్యాడపు వెంకటేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు మరియు మండలంలోని అన్నీ గ్రామాల నుండి శక్తి కేంద్రం ఇంచార్జ్ లు,బూత్ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



చిగురుమామిడి మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మైలారపు సునీల్

ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా కండే సాయికిరణ్ ఎన్నిక

చిగురుమామిడి నవంబర్ 21(జనంసాక్షి):

ఎమ్మార్పీఎస్,ఎంఎస్ఎఫ్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నేడు చిగురుమామిడి మండల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చిగురుమామిడి మండల బాధ్యులు ఖాతా మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా రేకొండ గ్రామానికి చెందిన మైలారపు సునీల్,ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులుగా రేకొండ గ్రామానికి కండె సాయికిరణ్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులు బుర్ర బిక్షపతి మాట్లాడుతూ కుల అసమానతలు లేని సమసమాజ నిర్మాణం,సమాజాభివృద్ధి కోసం మందకృష్ణ నాయకత్వంలో జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమ ఫలాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు.విద్యార్థులను చైతన్యపరుస్తూ సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా ఎదగడానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులు చెంచాల నవీన్,ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా బాధ్యులు మందరాజు, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్, సీనియర్ నాయకులు రుద్రారం రామచందర్,ఆది మల్లన్న,రేకొండ గ్రామ శాఖ అధ్యక్షులు చంచల సురేష్,ఎంఎస్ఎఫ్ సహాయ బాధ్యులు తాండ్ర శ్రీనివాస్,జిల్లెల రమేష్,ఆలువల సంపత్, అల్వాల అనిల్, ముదిమాణిక్యం శ్రీనివాస్, సురేష్, తిప్పరపు శ్రీనివాస్, మైలారపు రఘు, చంచల నాగరాజు, జిల్లాల నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవ మహాసభనువిజయవంతం చేయండి

హైదరాబాద్ లో బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కదిరే కృష్ణ ఆధ్వర్యంలోరామగిరి జనం సాక్షి:నవంబర్ 26, 2026 న సరూర్ నగర్, హైదరాబాద్ లో జరగనున్న రాజ్యాంగ దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలని తగరం శంకర్ లాల్ బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ , కమాన్పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్× గార్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని, రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని పురస్కరించుకొని విజయవంతం చేయడంలో భాగంగా ఈరోజు మంథని నియోజకవర్గ, రామగిరి మండలంలో రాజ్యాంగదినోత్సవ మహాసభ పోస్టర్ మరియు కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి దళిత బహుజనులు అంబేద్కర్ వాదులు కవులు కళాకారులు ప్రజలు అధిక సంఖ్యలో రావలసిందిగా తగరం శంకర్ లాల్ గారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు. గాజుల ప్రసాద్, బొంకూరి పోశం తుమ్మల అశోక్, ఆసం తిరుపతి, గద్దల శంకర్, బూస కనకయ్య, ప్రశాంత్ కాట అనిల్ తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ

జలాల్పూర్ 21 నవంబర్ (జనం సాక్షి)

బాల్కొండ మండల జలాల్పూర్ గ్రామంలో ముగ్గురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. 1) మూగపోసాని 2) పేట్ల చిన్న గంగు 3) తలారి మల్లవ్వ కల్యాణ లక్ష్మి చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ మూగ భోజన్న, జలాల్పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు గుండేటి నరసయ్య, పేట్ల చిన్న గంగారం, సిహెచ్ రవి, గడ్డం వెంకటరమణ రెడ్డి, సుద్దపల్లి గంగు రవి, తలారి సంజీవ్, మూగబోజన్న కత్తి నరసయ్య పాల్గొనడం జరిగింది .

సమన్వయంతో పనిచేసి మహా పాదయాత్ర

విజయవంతం చేయాలి

సన్నాహక సమావేశంలో సింగిరెడ్డి కృష్ణారెడ్డి



మల్యాల నవంబర్ 21 (జనం సాక్షి)

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,ఎంపీ బండి సంజయ్ నాయకత్వంలో నిర్వహించనున్న మహా పాదయాత్ర కార్యక్రమానికి పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ పాల్గొంటున్నారని కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ముఖ్య అతిథి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు.మల్యాలమండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గాజుల మల్లేశం నాయకత్వంలో శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన మహా పాదయాత్ర సన్నాహక సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మల్యాల మండల నాయకులు,ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల టాపర్ కి నగదు బహుమతి

పిల్లల ఉన్నతితోనే తల్లిదండ్రులకు గౌరవం: హెచ్ఎం కమల



పెద్ద కొడప్గల్ నవంబర్ 21 (జనంసాక్షి):

పిల్లలు ఉన్నత స్థితికి చేరుకుంటేనే తల్లిదండ్రులకు గౌరవంగా ఉంటుందని పెద్ద కొడప్గల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కమల తెలిపారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో మండల ప్రథమ స్థానం నిలిచిన సందీప్ (554 మార్కులు) తండ్రి లాలయ్యకు శనివారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పిట్లం శాఖ ఆధ్వర్యంలో మేనేజర్ రాజు అధ్యక్షతన 10,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కమల మాట్లాడుతూ... విద్యార్థులు శ్రద్ధతో చక్కగా చదువుకుని తమ ప్రతిభను కనబరిచినప్పుడే తల్లిదండ్రులకు, గురువులకు గౌరవం దక్కుతుందని తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు డాక్టర్ నాగనాథ్ మాట్లాడుతూ... విద్యార్థులు చెడు వ్యసనాలకు గురికాకుండా ఉన్నటువంటి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పిట్లం శాఖ మేనేజర్ రాజు మాట్లాడుతూ... పెద్ద కొడప్గల్ విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ విద్యార్థులను చదువులో ప్రోత్సహించాలని "చదువుకో తెలంగాణ" పేరుతో మంచి కార్యక్రమాన్ని గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కూడిన ఉపాధ్యాయుల బోధన కొనసాగుతుందని విద్యార్థులు చక్కగా శ్రద్ధతో విని ఉన్నటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, నాయకులు బస్వరాజ్ దేశాయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



డిసెంబర్ 29న ప్రజా గర్జనను జయప్రదం చేయండి:బి మల్లేష్

బోధన్, నవంబర్ 21 (జనంసాక్షి) :

కేంద్రంలోని మోడీ, అమిత్ షాల నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో ప్రజల ఓట్ల చోర్ నోట్ల చోర్ రిలల్ట్ చోర్ ప్రజల జిందగీని చోరీ చేస్తున్న మోడీ సర్కార్ ను తొలగించాలని, అదేవిధంగా గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయాలని, నీళ్లు, నిధులు, నియామకాలు, పెన్షన్లు, ప్రాజెక్టుల పూర్తికై పోరాడాలని సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్(ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ పిలుపునిచ్చారు. శనివారం నాడు నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ, అమిత్ షా బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రజల, దేశ మౌలిక సమస్యలను గాలికి వదిలిందని మత ఉన్మాదం లేపుతూ మూఢత్వాన్ని పెంచుతుందని ప్రశ్నించే వారి గొంతు నొక్కుతూ ఫాసిస్టు పోకడలను అనుసరిస్తుందని అదేవిధంగా దేశ కీలక వనరులను దేశ సంపదను ఆదాని, అంబానీ లాంటి దేశ బడా కార్పొరేట్ శక్తులకు అలానే విదేశీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని మండిపడ్డారు. సర్ పేరుతో దేశంలో దళితుల, మైనార్టీల, పేద వర్గాల మరియు వారికి గిట్టని వారి ఓట్లను 13 కోట్ల 40 లక్షల ను తొలగించారని బీజేపీ ని ఏకపక్షంగా గెలిపించుకోవడానికి మోడీ, షా ల ప్రణాళికలో భాగంగా జ్ఞానేశ్ కుమార్ ను తెచ్చిన అక్రమ వ్యవహారం అని అన్నారు. ఇది ఓట్ చోర్, ఫలితాలను కూడా చోరీ చేసిన వైనం చూశామని అలానే రాష్ట్ర ప్రభుత్వానే కొనేసిన చందాన్ని చూశామని ఒకనాడు పెద్ద నోట్ల రద్దు పేరుతో మన దగ్గర డబ్బును గుంజారని నల్లధనం తేలేదని పంచలేదని అలానే జీఎస్టీ పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని ఈ నేపథ్యంలో మోడీ గారి చోరీ సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలు ప్రజాసానిక స్ఫూర్తితో హక్కులను కాపాడుకోవాలని కార్మిక కోడ్ లను,రైతు వ్యతిరేక చట్టాలను, మత వక్రీకరణను, నిర్బంధ ఉపా లాంటి చట్టాల రద్దు కోసం పోరాడాలి అన్నారు. అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను అమలుకై పోరాడాలని నీళ్ళు, నిధులు, నియామకాలు, పెన్షన్లు, ప్రాజెక్టుల పూర్తికై పోరాడాలని వీటి సాధనకై డిసెంబర్ 29న సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాగర్జన కార్యక్రమంలో ప్రజలు, కార్మికులు, ప్రజాసామిక వాదులు పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బి.మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల మండల కార్యదర్శి పడాల శంకర్, నాయకులు బి. సాయిలు, ఎం. డి. ఇర్షాద్, సుదర్శన్, గంగాధర్, సలీం, కిరణ్, మరియు లక్ష్మణ్, సాయిలు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పార్లమెంట్



బోధన్, నవంబర్ 21 (జనంసాక్షి) :

సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రధానమంత్రి గా, స్పీకర్ గా, మంత్రులు గా, ప్రతిపక్ష నాయకులుగా పార్లమెంట్ లో ప్రజారోగ్యం ప్రభుత్వ ఆసుపత్రుల స్థితిగతులు, విద్యా ప్రమాణాలు పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయలు, ఎల్ నినో తదితర సమస్యల పై సభ్యులు లేవనెత్తిన ప్రశ్న లకు సంబంధిత మంత్రుల ద్వారా సమాధానాలు చెప్పడం జరిగింది. మాక్ పార్లమెంట్ ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ పై ప్రత్యక్ష అవగాహన కల్పించడం పుస్తకాల ద్వారా తెలుసుకునే విషయాలను ఆచరణలో అనుభవించేలా చేయడం, ప్రజాస్వామ్యం పై అవగాహన, పార్లమెంటరీ వ్యవస్థ పరిచయం, రాజ్యాంగ విలువల పెంపు, ప్రశ్నించే తత్వం, ప్రతిపక్ష పాత్ర అవగాహన, నాయకత్వ లక్షణాల అభివృద్ధి, వాక్చాతుర్యం ఆత్మవిశ్వాసం చర్చలు, సంప్రదింపుల నైపుణ్యం, పౌర బాధ్యతల అవగాహన రాజకీయ చైతన్యం లాంటి లక్షణాలను విద్యార్థులలో పెంపొందించడమే ప్రధాన లక్ష్యం గా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దండు రాజ్ కుమార్, బగారే లక్ష్మి సారథ్యం వహించగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి రాజీ మంజుష గారు సూత్ర సంచాలనం చేశారు, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా కొనియాడారు, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు విజయ్ కుమార్, గంధం సాయిలు, సంగీత్ రావ్, అబ్బయ్య, జోత్స్న, విజయలక్ష్మి,స్వర్ణ లత,మేడి రవి, అక్షయ్ కుమార్ జాదవ్, అంజన,విక్రమ్, శ్రీకాంత్ రెడ్డి,యషశ్రీ, సునీత, హనుమాన్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ట్రినిటీలో కొలువుల జాతర..

తరలివచ్చిన వెయ్యి మంది యువత

- 45 ప్రముఖ కంపెనీల ప్రతినిధులచే ముఖాముఖి ఇంటర్వ్యూలు

- నేటి చిన్న ఉద్యోగమే రేపటి గొప్ప భవిష్యత్తుకు పునాది

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, నవంబర్ 21(జనంసాక్షి) :

పెద్దపల్లి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి బాటలు వేస్తూ పట్టణంలోని ప్రగతినగర్ ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మెగా జాబ్ మేళా సందడిగా సాగింది.విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ మేళాకు యువత నుండి విశేష స్పందన లభించింది. సాఫ్ట్‌వేర్, ఫార్మా,ఫైనాన్స్, మేనేజ్‌మెంట్ తదితర రంగాలకు చెందిన 45 ప్రముఖ సంస్థలు ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యాయి. పదో తరగతి నుండి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ అర్హతలు కలిగిన సుమారు వెయ్యి మందికి పైగా అభ్యర్థులు ఉత్సాహంగా హాజరై తమ ప్రతిభ మేరకు ఇంటర్వ్యూలు ఎదుర్కొన్నారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రాంతంలో ఏ యువతీ యువకుడికి ఉద్యోగం లభించినా తమ కుటుంబ సభ్యుడికి వచ్చినంత సంతోషంగా భావిస్తామని పేర్కొన్నారు. ప్రారంభంలో చిన్న ఉద్యోగం వచ్చిందని నిరాశ చెందకుండా అందివచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, నేటి చిన్న కొలువే రేపటి ఉన్నత భవిష్యత్తుకు బలమైన పునాదిగా మారుతుందని దిశానిర్దేశం చేశారు.నాణ్యమైన విద్యతో పాటు స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ వూట్ల అశోక్ కుమార్,ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఎస్ఆర్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ సమ్మయ్య, ఏవో సురేష్ రాజిరెడ్డి,అధ్యాపకులు, వివిధ కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి లయన్స్ క్లబ్ ఆపన్నహస్తం

- పుస్తెమట్టల కోసం రూ. 50 వేల నగదు అందజేత



పెద్దపల్లి,నవంబర్ 21(జనంసాక్షి) :

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఒక నిరుపేద కుటుంబంలోని ఆడబిడ్డ వివాహానికి లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక సభ్యులు అండగా నిలిచి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.మండలం లోని ముత్తారం గ్రామానికి చెందిన అంకం మాధవి-మల్లయ్య దంపతుల కుమార్తె సౌజన్య వివాహం రాజ్ కుమార్‌తో నిశ్చయమైంది.పెళ్లి ఖర్చులు, పుస్తెమట్టల కొనుగోలు కోసం ఆ కుటుంబం లయన్స్ క్లబ్ ప్రతినిధులను ఆశ్రయించగా,వారు తక్షణమే స్పందించారు.క్లబ్ సభ్యులందరి సహకారంతో సేకరించిన రూ. 50వేల నగదును శనివారం పెళ్లి కూతురు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ లింగాల తిరుపతి రెడ్డి,కార్యదర్శి తాళ్ల మురళీకృష్ణ,కోశాధికారి వీరబోయిన స్వామి,డిసి రూరల్ సర్వీసెస్ సభ్యులు కొమ్ము కరుణాకర్,ఉపాధ్యక్షులు నల్ల మధుకర్ రెడ్డి,పూర్వ అధ్యక్షులు అనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి,సభ్యులు బండి సంపత్,దిడ్డి శ్రీనివాస్,వీరబోయిన శ్రీకాంత్,పులిపాక రవీందర్,మల్లారపు శంకర్,కీర్తి రాయగట్టు,తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకు అంతర్జాతీయ గుర్తింపు

- కల్లెపెల్లి విజయ సాగర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం



పెద్దపల్లి,నవంబర్ 20(జనంసాక్షి) : ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు విశిష్ట సమాజ సేవ చేస్తున్న పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లెపెల్లి విజయ సాగర్‌కు జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ఆయన అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఇటీవల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన విజయ సాగర్, ఆలయ ఫౌండేషన్ ద్వారా పేదలకు ఉచితంగా గుండె సంబంధిత వ్యాధి నిర్ధారణ,ఈసీజీ,రక్త పరీక్షలతో పాటు నేత్రదాన, రక్తదాన శిబిరాల నిర్వహణ,కృత్రిమ కాళ్ల తొడుగులు,ఉచిత మందుల పంపిణీ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలతో అండగా నిలిచారు. ఈ సందర్భంగా విజయ సాగర్ మాట్లాడుతూ ఈ పురస్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందని,భవిష్యత్తులో ప్రజలకు మరింత చేరువై మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని పేర్కొంటూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.దైవాజ్ఞ శర్మ, సినీ నటుడు దొరైస్వామి, వేములవాడ రాజకుమార్,టీవీ వ్యాఖ్యాత శిల్పిక,మహిళా సేవా సమితి అధ్యక్షురాలు జ్యోతి,మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు,భాజపా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

- తెనుగువాడ 18వ వార్డులో జెండా ఎగురవేసిన జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య



పెద్దపల్లి,నవంబర్ 21(జనంసాక్షి) :

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడ 18వ వార్డులో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య జెండా ఎగురవేసి మత్స్యకారులకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొలిపాక నరసయ్య మాట్లాడుతూ మత్స్యకారుల ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తరతరాలుగా చేపల వేటను వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల శ్రమకు సమాజంలో తగిన గుర్తింపు రావాలన్నారు. మత్స్యకారుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వాలు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.మత్స్యకారుల హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని,సంఘటితంగా ఉన్నప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మౌటం నర్సింగం,భూతగడ్డ తిరుపతి, భూతగడ్డ సారయ్య,కొలిపాక లక్ష్మణ్, వేల్పుల రాజేశం,మౌటం శంకర్,ఆశాలు,వేల్పుల కనుకయ్య,వేల్పుల సంతోష్,గంగుల సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 23న కరీంనగర్‌లో నిర్వహించే బీజేపీ మహా పాదయాత్రను విజయవంతం చేయండి

- సౌదరి మహేందర్ యాదవ్



సుల్తానాబాద్,నవంబర్ 21(జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నవంబర్ 23వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్‌లో నిర్వహించనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.దేశ సమగ్రత,ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా,ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు సమాధానంగా నిర్వహిస్తున్న,ఈ మహా పాదయాత్రలో బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పరిధిలోని అన్ని మండలాల బీజేపీ నాయకులు,వివిధ మోర్చాల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ప్రతి ఒక్కరూ సమయానికి కరీంనగర్ చేరుకొని ఈ మహా పాదయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సౌదరి మహేందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

సేవకు నిలువెత్తు నిదర్శనం

- భాకం సాయికిరణ్ యాదవ్

- సేవే లక్ష్యం -సమాజమే కుటుంబం

- 50 కేజీల బియ్యం వితరణ చేసిన బాకం



సుల్తానాబాద్,నవంబర్ 21(జనంసాక్షి) :

పలు సామాజిక సేవలు చేస్తూ కౌన్సిలర్ సాయికిరణ్ యాదవ్ ఆదర్శంగా నిలుస్తున్నారు.శనివారం మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీలో గల,క్యాదర్ దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం,కోసం మున్సిపల్,6వ వార్డు కౌన్సిలర్ సామాజిక సేవకులు, భాకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో పాఠశాలకు, 50 కిలోల బియ్యం అందజేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.సమాజంలోని ప్రతి ఒక్కరికీ తోడ్పాటు అందిస్తూ, సేవా భావంతో ముందుకు సాగడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజాసేవే లక్ష్యంగా, నిరంతరం సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న 6వ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్ ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఐపీఎస్ విద్యార్థిని

- విద్యార్థినిని అభినందించిన పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ



సుల్తానాబాద్,నవంబర్ 21(జనంసాక్షి) :

స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని ఎం.గీతాశ్రీ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు.ఈ నెల 20న సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-14 బాలికల కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈనెల 22 నుంచి 24 తేదీలలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొననున్నారు.విద్యార్థిని ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు.గీతాశ్రీని అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో విద్యార్థులు రాణించేందుకు పాఠశాల యాజమాన్యం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. క్రమశిక్షణ,పట్టుదలతో సాధన చేస్తే క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత,మేనేజర్ శివ,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,సతీష్,తదితరులు పాల్గొన్నారు.